




RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక








ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 153 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | గురువారం - 23 - జూలై - 2026 | వెల రూ. 5 /-


## తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్

### - అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

- రబీకి సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు ఆమోదం
- సేకరించే ధాన్యం 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు
- ప్రధాని మోదీకి కృతజ్ఞత తెలిపిన కేంద్రమంత్రులు



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో అదనపు పరిమాణంలో వరి ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సవరించిన అంచనాల ప్రకారం, మొత్తం సేకరణ పరిమితిని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ధాన్యం కొనుగోలు కోటాను పెంచినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా, ధాన్యం నిల్వ, రవాణా పరంగా ఎదురయ్యే సవాళ్లు కూడా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.

» 2

## ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

### - ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్



- ప్రధాని మోదీ జోక్యం చేసుకుని ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి
- యువత హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టీకరణ
- ధర్మేంద్రను తొలగించకుంటే మోదీ రాజీనామా చేయాలన్న ముఖ్యమంత్రి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** నీట్ పేపర్ లీకేజీ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యువత హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను బాధ్యతల నుంచి తొలగించలేకపోతే, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన పదవికి రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మోదీని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు తన నియోజకవర్గం నుంచే ప్రతిన బూనుతున్నానని ఆయన వెల్లడించారు. బీజేపీ గాడ్సే వారసత్వానికి ప్రతీక అయితే, కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న వారసత్వం కలిగిన పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. నరేంద్ర మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ కలిసి ఈ దేశాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయంలో వారిని ఏమాత్రం విజయం సాధించనివ్వబోమని ......

» 2

## ప్రభుత్వ విప్‌లకు మంత్రి హోదా..

### తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు

- ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను విప్‌లుగా నియమించిన ప్రభుత్వం
- ముగ్గురికి ప్రభుత్వ విప్‌లకు మంత్రి హోదా
- విజయ రమణారావు, శ్రీనివాస్ రెడ్డి, వీరేశంలకు దక్కిన గౌరవం
- స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్ ప్రకారం ప్రోటోకాల్ సౌకర్యాలు
- పదవిలో ఉన్నంతవరకే హోదా వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టీకరణ

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో శాసనసభా వ్యవహారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ప్రముఖ ఎమ్మెల్యేలను ప్రభుత్వ విప్‌లుగా నియమించడమే కాకుండా, వారికి రాష్ట్ర మంత్రి హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశంలు ఉన్నారు. ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఈ ముగ్గురు నాయకులకు 'స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్' లోని ఆర్టికల్-18 కింద...

» 2



### జంతర్ మంతర్ వద్ద మళ్లీ ఉద్రిక్తత...

పోలీసులపై రాళ్లు, సీసాలతో దాడి చేసిన ఆందోళనకారులు

- సీజేపీ నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ
- పోలీసులపై రాళ్లు, సీసాలతో దాడి.. పలువురికి గాయాలు
- ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భాష్పవాయువు ప్రయోగం

» 2

## ప్రభుత్వానికి సోనమ్ వాంగ్‌చుక్ షరతు..

## దీక్ష విరమణకు సిద్ధం



- ఆమరణ నిరాహార దీక్ష విరమించేందుకు సోనమ్ వాంగ్‌చుక్ సుముఖత
- నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై చర్యలు తీసుకోబోమని హామీ ఇవ్వాలన్న షరతు
- నీట్ వివాదంపై జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న ఆందోళనలు

వివరాలు 2 లో ☞

### బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు

## రాంచందర్ రావు అరెస్ట్

- కరీంనగర్‌లోని బండి సంజయ్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ యత్నం
- హైదరాబాద్ లో గాంధీ భవన్ ను ముట్టించేందుకు బీజేపీ శ్రేణుల యత్నం
- రాంచందర్ రావు సహా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

» 2



### రేపు తెలంగాణలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపు



- విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఎన్‌టీఏను రద్దు చేయాలని పట్టు
- వీబీజీఎస్‌ఏ బిల్లు వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- ఢిల్లీ పోలీసుల చర్యలపై విచారణకు డిమాండ్

» 2



## ఎల్ నినో ఎఫెక్ట్


### తెలంగాణలో మీటర్ మేర పడిపోయిన భూగర్భ జలాలు

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో తగ్గిన వర్షపాతం
- వరి సాగు తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు సూచన
- పరిస్థితిని సమీక్షించేందుకు ప్రభుత్వం 27 మందితో నిపుణుల కమిటీ ఏర్పాటు

» 2

## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ డ్రామాలే: బండి సంజయ్

- వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందన్న సంజయ్
- రాహుల్ ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం బీజేపీకే లాభమని వ్యాఖ్య
- రాష్ట్రంలో ఎరువులు అందక రైతులు అల్లాడుతున్నారని ఆవేదన



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** నీట్ వివాదం, ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆందోళన డ్రామాలకు తెరదీసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం అది బీజేపీకే లాభమని, ఆయన తమ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు. ప్రధాని నివాసం వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకే పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారని, నీట్ అంశంపై కేంద్రం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే, రాహుల్ కాబోయే ప్రధాని అని రేవంత్ రెడ్డి అనడం పెద్ద జోక్ అని కొట్టిపారేశారు.

2

## ధర్మేంద్ర ప్రధాన్‌ను
# బర్తరఫ్ చేయండి

**మొదటిపేజీ తరువాయి..** హెచ్చరించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో వీధుల నుంచి పార్లమెంటు వరకు పోరాటం సాగించి బీజేపీని ఓడిస్తామన్నారు. యువత భవితవ్యంతో, దేశ భవిష్యత్తుతో మోదీ చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలపై నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు ఇతర విపక్షాలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ పరిణామాల వల్ల విద్యార్థులు మానసికంగా, విద్యాపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థపై ప్రజలకు తిరిగి నమ్మకం కలిగించాలంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలంటూ ఇప్పటికే పలు వర్గాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. పరీక్షల నిర్వహణలో లోపాలు జరిగాయని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించి, భవిష్యత్తులో సంస్కరణలు చేపడతామని ప్రకటించినప్పటికీ, విపక్షాలు మాత్రం కేంద్ర మంత్రిపై వేటు వేయాల్సిందేనని పట్టుబడుతున్నాయి.

## ప్రభుత్వ విప్‌లకు మంత్రి హోదా..

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్ర మంత్రికి వర్తించే అధికారిక మర్యాదలు, ప్రోటోకాల్ సౌకర్యాలు లభిస్తాయి. ఇకపై వీరికి కేబినెట్ మంత్రులతో సమానమైన గౌరవం, ప్రాధాన్యత దక్కుతాయి. ఈ నిర్ణయం వారి బాధ్యతలకు మరింత బలాన్ని చేకూర్చడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో వారి పాత్రను బలోపేతం చేయనుంది. ఈ ముగ్గురు నేతలు మార్చి 18వ తేదీ నుంచే ప్రభుత్వ విప్‌లుగా బాధ్యతలు స్వీకరించినట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, వీరికి కల్పించిన రాష్ట్ర మంత్రి హోదా, సంబంధిత ప్రోటోకాల్ అధికారాలు కేవలం వారు ప్రభుత్వ విప్‌లుగా పదవిలో ఉన్నంత కాలం మాత్రమే వ్యక్తిగతంగా వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. పదవీకాలం ముగిసిన తర్వాత ఈ హోదా వర్తించదని జీవోలో స్పష్టత ఇచ్చింది. తమ నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు మంత్రి స్థాయి హోదా దక్కడం పట్ల చింతకుంట విజయ రమణారావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశంల మద్దతుదారులు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడటం, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు శాసనసభలో ప్రభుత్వ వాణిని బలంగా వినిపిస్తున్నందుకే వారికి ఈ గౌరవం దక్కిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పాలనాపరమైన అనుభవం, అసెంబ్లీలో పనితీరును పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నియామకాలతో సభలో ప్రభుత్వ విప్ బాధ్యతలు మరింత పటిష్ఠంగా అమలవుతాయని, పార్టీ ఎమ్మెల్యేల మధ్య సమన్వయం పెరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్

### - అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి..** వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ కీలక రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది. కేంద్రం నుంచి ఇలాంటి సానుకూల నిర్ణయం వెలువడటం వల్ల మార్కెట్లు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. ఫలితంగా రైతులు ఆందోళనతో తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తదు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు మేలు చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. అదనపు ధాన్యం సేకరణ ప్రక్రియ, గడువు తదితర అంశాలపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.

## జంతర్ మంతర్ వద్ద మళ్లీ ఉద్రిక్తత..

### - పోలీసులపై రాళ్లు, సీసాలతో దాడి చేసిన ఆందోళనకారులు

**మొదటిపేజీ తరువాయి..** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు నిరసనగా ఆందోళన చేపట్టిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలకు, పోలీసులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నిరసనకారులు పోలీసులపై రాళ్లు, వాటర్ బాటిళ్లతో దాడికి దిగడంతో పలువురు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రంగంలోకి దిగిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ నిరసనకారులపై భాష్పవాయు గోళాలను ప్రయోగించి వారిని చెదరగొట్టింది. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా జంతర్ మంతర్ వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నిరసనకారులు పార్లమెంట్ వైపునకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఘర్షణ చెలరేగింది. అయితే, పోలీసులే ముందుగా తమపై భౌతిక దాడికి దిగారని ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. పోలీసు వర్గాల కథనం ప్రకారం, "జంతర్ మంతర్ వద్ద గుమిగూడిన నిరసనకారులు టాల్‌స్టాయ్ మార్గ్ వైపు కదలడంతో ప్రదర్శన హింసాత్మకంగా మారింది. అక్కడ మోహరించిన పోలీసులపై ఆందోళనకారులు రాళ్లు, సీసాలతో దాడులకు పాల్పడ్డారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆర్ఏఎఫ్, ఢిల్లీ పోలీసు బృందాలు అక్కడ విధుల్లో ఉండగా, నిరసనకారులు అకస్మాత్తుగా దాడికి దిగారు" అని ఉన్నతాధికారులు వెల్లడించారు.

## రేపు తెలంగాణలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

**మొదటిపేజీ తరువాయి..** దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు, అవకతవకలకు నిరసనగా జులై 24న తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ సంఘాలు ఈ బంద్‌లో పాల్గొంటున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు బంద్ వివరాలను వెల్లడించారు. వరుస పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ విద్యా వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని రద్దు చేయాలని, విద్యా వ్యవస్థ స్వయంప్రతిపత్తికి భంగం కలిగిస్తోందని ఆరోపిస్తున్న వీవీబీఎస్ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసుల దాడిపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జులై 24న జరిగే విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యాలు, తల్లిదండ్రులు, మేధావులు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది.

## ప్రభుత్వానికి సోనమ్ వాంగ్‌చుక్ షరతు..
# దీక్ష విరమణకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి..** నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు నిరసనగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, తన దీక్షను విరమించేందుకు ప్రభుత్వానికి ఒక షరతు విధించారు. ఈ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై ప్రభుత్వం ఎటువంటి కక్షసాధింపు చర్యలు తీసుకోబోమని హామీ ఇస్తే, తాను దీక్షను విరమించడానికి సిద్ధంగా ఉన్నానని బుధవారం ప్రకటించారు. "ఈ ఉద్యమంలో పాల్గొన్న యువ నిరసనకారులపై ఎటువంటి శిక్షాత్మక లేదా ప్రతీకార చట్టపరమైన చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రావాలని నేను గౌరవపూర్వకంగా కోరుతున్నాను. న్యాయబద్ధమైన, జవాబుదారీతనం కలిగిన విద్యా విధానం కోసం గళమెత్తడమే వారు చేసిన ఏకైక 'నేరం" అని కేంద్ర మంత్రులు జె.పి. నడ్డా, జితేంద్ర సింగ్‌లకు రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. నీట్ అక్రమాలపై జవాబుదారీతనం, విద్యా సంస్కరణలు కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనల్లో భాగంగా వాంగ్‌చుక్ ఈ దీక్షకు పూనుకున్నారు. దీక్ష కారణంగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఇప్పటికే ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ, ఆయన తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. సీజేపీ నేతృత్వంలో జరుగుతున్న ఈ ఆందోళనల క్రమంలో పోలీసులతో ఘర్షణలు కూడా చోటుచేసుకున్నాయి. విద్యార్థుల సంక్షేమం, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను ప్రధాన డిమాండ్లుగా ఈ నిరసనలు కొనసాగుతున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కూడా ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించే ఉద్దేశంతోనే వాంగ్‌చుక్ ఈ ప్రతిపాదన చేశారు.

## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి..** కరీంనగర్‌లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు దూసుకెళ్లడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని అడ్డుకోవడంతో కార్యాలయం ఎదుటే బైఠాయించి కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపాయి. ఢిల్లీలో ప్రధాని మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళనను నిరసిస్తూ బీజేపీ గాంధీ భవన్ ముట్టడికి పిలుపునివ్వడం, దానికి ప్రతిగా కాంగ్రెస్ నేతలు బండి సంజయ్ ఆఫీస్ వైపు రావడం ఉద్రిక్తతకు దారి తీసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు రెండు చోట్లా భారీగా మోహరించారు. మరోవైపు గాంధీ భవన్ ముట్టడికి యత్నించిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుల సందర్భంగా బీజేపీ శ్రేణులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీజేపీ కార్యకర్తలు నిరసనకు దిగారు. రాజధాని హైదరాబాద్‌తో పాటు కరీంనగర్‌లో ఒకే రోజు జరిగిన ఈ పోటాపోటీ ఆందోళనలు, అరెస్టులు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర వేడిని రాజేశాయి.

## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ డ్రామాలే : బండి సంజయ్

**మొదటిపేజీ తరువాయి..** ఢిల్లీలో రాహుల్ గాంధీ, తెలంగాణలో రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ కేవలం రాజకీయ నాటకాలేనని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను ప్రజలు ప్రతిపక్షంగా కూడా చూడటం లేదని, సీజేపీతో పోటీ పడేందుకే ఈ తరహా నిరసనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మరోవైపు, తెలంగాణలో సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతుంటే, ఎరువులు అందక రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలు మాని వెంటనే రైతులకు నీరందించి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణలో మరో 48 గంటలు విస్తారంగా వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ఎతెలంగాణలో మరో రెండు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవన ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం పూర్తిగా మారిపోయిందని తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. గురువారం కూడా రోజంతా ఆకాశం మేఘావృతంగా ఉండి పలుచోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో హైదరాబాద్‌లో బుధవారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, సనత్‌నగర్, కృష్ణానగర్, ఫిలింనగర్, బోరబండ, ఎర్రగడ్డ, అమీర్‌పేట, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్‌తో పాటు సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుండపోతతో పలు రహదారులు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టాయి. వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో తొలగింపు పనులు కొనసాగుతున్నాయి.

# ఎల్ నినో ఎఫెక్ట్

### తెలంగాణలో మీటర్ మేర పడిపోయిన భూగర్భ జలాలు

**మొదటిపేజీ తరువాయి..** ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తెలంగాణలో వర్షపాతం గణనీయంగా తగ్గడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వర్షపాతం, భూగర్భ జలాల లభ్యత, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను నిరంతరం విశ్లేషిస్తూ, పంటల సరళిలో మార్పుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తోంది. ఇందులో భాగంగానే రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయల వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి సూచించారు. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో భూగర్భ జలమట్టం సుమారు ఒక మీటర్ మేర క్షీణించిందని ఆయన తెలిపారు. రైతుల ప్రయోజనార్థం జిల్లా స్థాయి ప్రత్యేక సలహాలను, పంటల యాజమాన్య వ్యూహాలను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం 27 మంది సభ్యులతో ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అధ్యక్షతన బుధవారం ప్రజా భవన్‌లో ఈ కమిటీ తొలిసారిగా సమావేశమైంది. భారత వాతావరణ విభాగం, ఇక్రిశాట్, ఇకార్–క్రిడా, నాబార్డ్, వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాలతో పాటు పలు ప్రముఖ సంస్థల నిపుణులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఈ సమావేశంలో వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ విధానాలు, పంటల మార్పిడి, కరవును తట్టుకునే చిరుధాన్యాల సాగు, సమర్థవంతమైన నీటి యాజమాన్యం, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి కీలక అంశాలపై నిపుణులు సుదీర్ఘంగా చర్చించారు.

## మోదీ నిరంకుశత్వానికి రాహుల్ గాంధీ అరెస్టే నిదర్శనం

### : తుంబూరు దయాకర్ రెడ్డి

- ఏదులాపురంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

**ఖమ్మం, ఏదులాపురం మున్సిపాలిటీ, నేటి శుభోదయ :**
పోటీ పరీక్షల లీకేజీలతో దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తూ, వారి తరపున ప్రశ్నిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అదుపులోకి తీసుకోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సత్యానారాయణపురం రాంలీలా ఫంక్షన్ హాల్ నుండి ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పేపర్ లీకేజీల వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని ఆందోళన చేసిన రాహుల్ గాంధీపై పోలీసులు బలప్రయోగానికి దిగడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ప్రధాని నరేంద్ర మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు. అరెస్టులకు, అక్రమ కేసులకు కాంగ్రెస్ శ్రేణులు భయపడేది లేదని, విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల సాధన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం





మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో ఘనంగా ఆషాఢ సింహవాహిని అమ్మవారి బోనాలు




**న్యూఢిల్లీ, నేటి శుభోదయ :**
తెలంగాణ భవన్ లో బుధవారం ఆషాఢ సింహవాహిని అమ్మవారి బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ వేడుకల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డితో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు.

## నీట్ అవకతవకలపై పార్లమెంట్ వద్ద ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నిరసన

**న్యూఢిల్లీ, నేటి శుభోదయ :**
నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద బుధవారం ఇండియా కూటమి ఎంపీలతో కలిసి నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి పారదర్శక విచారణ జరిపి, విద్యార్థులకు న్యాయం చేయాలని రఘురాం రెడ్డి కోరారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల గొంతుకను అణచివేయడం కాకుండా, వారి సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఇండియా కూటమి ఎంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన రఘురాం రెడ్డి, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.






## బొడ్డు మామిడి చెరువు తూము మూసివేత

### : గ్రామ అభివృద్ధి ప్రజలనిర్ణయం



**నిజామాబాద్ , నేటి శుభోదయ :**
సిరికొండ గ్రామ అటవీ ప్రాంతాన్ని అనుకుని ఉన్న బొడ్డు మామిడి చెరువు లోని నీటినిఅక్రమంగా తరలిస్తే ₹10,000 జరిమానా, పట్టిస్తే ₹1,000 పారితోషికం ప్రకటించారు గ్రామ పరిధిలోని బొడ్డు మామిడి చెరువు తూమును గ్రామ అభివృద్ధి కమిటీ (VDC) సభ్యులు బుధవారం ఉదయం అధికారికంగా మూసివేశారు. ఊరి నీటి అవసరాలు, భూగర్భ జలాల పరిరక్షణ మరియు రాబోయే కాలంలో సాగు నీటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అత్యవసరంగా సమావేశమై గ్రామ ప్రయోజనాల దృష్ట్యా పలు కీలక తీర్మానాలు చేశారు.గ్రామ అభివృద్ధి కమిటీ అనుమతి లేకుండా బొడ్డు మామిడి చెరువు నుండి అక్రమంగా నీటిని తరలించినా, లేదా మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తోడినా కఠిన చర్యలు ఉంటాయి. నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా మోటార్లు పెట్టి నీటిని వినియోగించే వారిపై ₹10,000 (పది వేల రూపాయలు) జరిమానా విధించబడుతుంది.చెరువు నుంచి అక్రమంగా నీటిని తరలించే వారి సమాచారాన్ని కమిటీకి అందించి పట్టించిన వారికి గ్రామ అభివృద్ధి కమిటీ తరపున ₹1,000 (వెయ్యి రూపాయలు) నజరానాగా అందించడం జరుగుతుంది.గ్రామ ఉమ్మడి ఆస్తి అయిన చెరువు నీటిని కాపాడుకోవడం ఊరి ప్రజలందరి బాధ్యత అని, కమిటీ తీసుకున్న ఈ నిర్ణయానికి గ్రామస్తులు, రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కమిటీ ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాలు ఉపసంహరించుకోవాలి

**ఖమ్మం, నేటి శుభోదయ :**
అమెరికా భారత వాణిజ్య ఒప్పందాలు తక్షణమే ఉపసంహరించుకొని భారత వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరుతూ బుధవారం ఖమ్మం సరిత క్లినిక్ సెంటర్లో ఎస్ కే యం రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ మాట్లాడుతూ అనేక కష్టాల్లో నష్టాల్లో ఉన్న భారతదేశ రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు కార్పొరేట్ శక్తులు అనుకూలంగా అమెరికా భారత వాణిజ్య ఒప్పందాలను కొనసాగించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎల్,ని నో ప్రభావంతో రైతులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు రైతులకు




ప్రోత్సాహం కింద ఎకరాకు 8 వేల రూపాయలు ఆర్థిక సాయం రైతులకు అందించాలని వారు కేంద్ర ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు బందెల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే విద్యాభివృద్ధికి పునాది



**బోనకల్, నేటి శుభోదయ**
విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార పథకాన్ని బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఉదయం అల్పాహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి, తరగతి గదిలో చురుకుగా పాఠాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, అల్పాహార పథకం ద్వారా విద్యార్థుల హాజరు పెరగడంతో పాటు ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయని, చదువుపై ఆసక్తి కూడా మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు పోటు వెంకటేశ్వర్లు, ఉప్పర శ్రీను, గ్రామ పెద్దలు గుగులోతు నాగేశ్వరరావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆనందంగా అల్పాహారం స్వీకరించారు.

## పేపర్ లీకేజీలను అరికట్టలేక విద్యార్థులపై లాఠీ చార్జ్ లా?

**ఏన్కూర్, నేటి శుభోదయ :**
పేపర్ లీకేజీలను అరికట్టలేక కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు అత్యంత కిరాతకంగా పోలీసులు వ్యవహరించారని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరావు తీవ్రంగా విమర్శించారు. ఏన్కూర్ మండల కేంద్రంలో "నేటి శుభోదయ" ప్రతినిధి ఎమ్మెస్ గోపాల రావు తో మాట్లాడుతూ.... నీట్ పరీక్ష పత్రాల లీకేజ్ ఘటనపై న్యాయ విచారణ జరిపి ,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల ,యువకులపై పోలీసులు విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో ఎందరో యువకులు గాయపడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని విద్యార్థులకు, యువతకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, వారు హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రతిపక్ష పార్టీలకు నిరసన తెలుపటం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, విద్యార్థులతో చెలగాటమాడే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యువత దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇంటి ముందు నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీ పై దాడి చేసి
అక్రమ అరెస్టు చేయటం బిజెపి పతనానికి పరాకాష్ట అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజు లో బిజెపి పార్టీకి, ప్రభుత్వానికి తగ్గిన బుద్ధి ప్రజలు చెబుతారని ఆయన తెలిపారు.



## నాలుగు గదుల్లో రెండు స్కూల్స్ ఎలా నడుపుతారు

**: సిపిఎం నేత పోతినేని సుదర్శన్**





**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో ముగ్గురు మంత్రులకు సకల సౌకర్యాలతో హెడ్ క్వార్టర్స్ వున్నాయని కానీ దేశ భవిష్యత్తు నిర్ణయించే విద్యార్థులకు చదువు కోవడానికి స్కూల్ బిల్డింగ్ లు లేవని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మండిపడ్డారు. పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం నగరంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో పేరుకుపోయిన సమస్యలను పార్టీ బృందం పరిశీలన చేసింది. మొదటి వికలాంగుల కాలనీ రజకవీధి లోని శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పరిశీలన చేశారు.అనంతరం రమణగుట్ట లోని నాలుగు గదుల పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ రజక వీధిలోని పాఠశాల పూర్తిగా శిథిలావస్థలో వుండటం ఫలితంగా ఇక్కడ ఈ స్కూల్ చదువుతున్న 60 మంది విద్యార్థులు రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న రమణగుట్ట నాలుగు గదుల స్కూల్ లో ప్రస్తుతం విద్యాభ్యాసం చేస్తున్నారు అని తెలిపారు. రజక వీధిలోని పాఠశాలకు నిధులు కేటాయించి స్కూల్ ప్రారంభం చేయాలని ఈ ప్రాంత వాసులు పలుసార్లు సంవత్సరాల తరబడి మంత్రులకు, కలెక్టర్ లకు, డిఈఓ లకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయింది అని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రజక వీధిలోని పాఠశాలకు నిధులు కేటాయించి స్కూల్ ప్రారంభం చేయకపోతే పార్టీ ఆధ్వర్యంలో డిఈఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మరోవైపు రమణగుట్ట స్కూల్ లో కేవలం నాలుగు గదులు మాత్రమే వున్నాయి అని ఇక్కడ దాదాపు 160 మంది విద్యార్థులు చదువుతున్నారు అని ఇక్కడ స్కూల్ లో వారికి సరిపడా సౌకర్యాలు లేవనీ ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ శ్రీ విగ్రహం నుంచి బైపాస్ రోడ్ నుండి మున్నీరు వరుకు రైట్ సైడ్ ప్రాంతంలో కేవలం ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలు వున్నాయి అని హైస్కూల్ లేదు అని వెంటనే ఈ ప్రాంతంలో హై స్కూల్ ఏర్పాటు చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.దేశ భవిష్యత్తును విద్యా, వైద్యం మాత్రమే నిర్దేశం చేస్తుంది అని అటువంటి ముఖ్యమైన విద్యా రంగానికి తగిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం లేదు అని విమర్శించారు. రేవంత్ రెడ్డి చేతిలో విద్యా శాఖ వుంది అని కానీ విద్యా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనువాసురావు, మెరుగు సత్యనారాయణ, ఎం ఏ జబ్బర్, నందిపాటి మనోహర్, దొంగల తిరుపతిరావు, పి రమ్య, బోడపట్ల సుదర్శన్, ఎస్ కే నాగులు మీరా, ఉపేంద్ర , వజేనేపల్లి శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, యు ఆర్ యస్, యస్ యస్ ఏ ఉపాధ్యాయ, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి : టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్



**ఖమ్మం, నేటి శుభోదయ :** కేజీబీవీ, యు ఆర్ ఎస్,ఎస్ఎస్ఎలలో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా ఈ సంస్థల్లో పనిచేస్తున్న వారి యొక్క కష్టాలు వర్ణాతీతం, తక్కువ వేతనాలతో 24 గంటలు విధుల్లోనే గడపవలసిన పరిస్థితిలో కనీస రక్షణ కూడా లేకుండా విధులు నిర్వహించాల్సి వస్తుందని వారి గోడును అర్థం చేసుకొని వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ ఎస్ ఏ ఉద్యోగ, అవకాశాలు ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ద్వారా వారి యొక్క ఆందోళనను తెలియజేశారు. అలాగే అనాథ, పాక్షిక అనాథ, బాలికలకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారి పట్ల మీరు మానవత్వంతో ఆలోచించి న్యాయం చేస్తారని ఆశతో విధి లేని పరిస్థితుల్లో ఈ పోస్ట్ కార్డు ఉత్తరం ద్వారా వారి బాధలను తెలంగాణ ముఖ్యమంత్రి కి తెలియజేశారు. కావున సానుకూల దృష్టితో పరిశీలించి వారి యొక్క డిమాండ్ ను పరిష్కరించాలని కోరుతున్నాం. మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలనీ, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలనీ, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు కల్పించాలనీ, వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ, హెల్త్ కార్డులు మంజూరు చేయాలనీ, 29 రోజుల సమ్మె కాలపు వేతనం చెల్లించాలనీ,ఉద్యోగులందరికీ వారి స్థాయిని భట్టి క్యాడర్ డిసైడ్ చేయాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ కొణిజర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి వీరస్వామి, మాదాల ప్రసాద్, జిల్లా మండల నాయకులు అజ్మీర నాగేశ్వరరావు, శాంతయ్య, కేజీబీవీ సిబ్బంది ఎస్ ఓ డి సౌజన్య, సమతా, సునీత, షాహిన్, కమల కుమారి, జ్యోతి, రమాదేవి, సుమతీ, తదితరులు పాల్గొన్నారు.

## అపోలో డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు



**సంగారెడ్డి ప్రతినిధి, నేటి శుభోదయ :** సదాశివపేట, సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీ, గణేష్ కట్ట సమీపంలో ప్రజలకు నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అపోలో డయాగ్నొస్టిక్ సెంటర్ను సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులి మామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఆధునిక వైద్య పరీక్షలు స్థానికంగానే అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని, ఇలాంటి డయాగ్నొస్టిక్ సెంటర్లు ప్రజలకు సమయం, ఖర్చు ఆదా చేయడంతో పాటు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కేంద్రం ద్వారా సదాశివపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ప్రొప్రైటర్లు మహమ్మద్ యూనుస్, మహమ్మద్ యూసుఫ్, వీరేష్, సంగమేష్, నూతన్, ఫెరోజ్, రజినీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు. అలాగే పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, సోమ శంకర్, గుణాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బోనకల్ ప్రభుత్వ ఆసుపత్రి, బాలికల విద్యాలయాల్లో సమస్యలపై ప్రజా సంఘాల క్షేత్రస్థాయి పరిశీలన



**బోనకల్, నేటి శుభోదయ :** బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు ఆయా సంస్థలను సందర్శించి అధికారులు, సిబ్బంది, విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకుడు చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుభ్రత కార్మికుని ఉద్యోగం ఖాళీగా ఉండటంతో పరిశుభ్రత నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మూడు సంవత్సరాలుగా వేతనాలు చెల్లించకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు.వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ, రెండు సహాయక నర్సు ఉద్యోగాలు ఖాళీగా ఉండటంతో పాటు రోగులకు అవసరమైన పరుపులు, దిండ్లు తగినంతగా లేవని వివరించారు.సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, బంధం రాజ్యం, మహిళా సంఘం నాయకురాలు జొన్నలగడ్డ సునీత, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యవసర వైద్యం కోసం ఖమ్మం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నందున బోనకల్ ప్రభుత్వ వైద్యశాలను ఇరవై నాలుగు గంటల వైద్య సేవలు అందించే స్థాయికి అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విద్యాలయ ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయితో మాట్లాడి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. వసతి గృహంలో మంచాలు, పరుపులు లేక విద్యార్థినులు నేలపైనే నిద్రిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసిన నాయకులు, వెంటనే అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ పరిశీలనలో గోవిందపురం సర్పంచ్ మంద కరుణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తెల్లాకుల శ్రీనివాసరావు, పెద్దప్రోలు రామారావు, ఉప్పర శ్రీను, బిల్లా విశ్వనాథం, నారపోగు జాన్ సైమన్, గద్దె రామారావు, చేపూరి వెంకటేశ్వర్లు, కొమ్మినేని పురుషోత్తం, పెద్దప్రోలు కోటేశ్వరరావు, ఏసుపోగు బాబు, తిరుపతమ్మ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్రం



**ఏన్కూరు, నేటి శుభోదయ :** నీట్ పోటీ పరీక్షల లీకేజ్ లతో దేశంలోనే నిరుద్యోగల విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం చెలగాటమాడుతుందని ఏన్కూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... నిరుద్యోగల,విద్యార్థుల పక్షాన మాట్లాడితే అక్రమ అరెస్టులు చేస్తారా అంటూ ప్రశ్నించారు. లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అక్రమంగా అరెస్టు చేశారని , బిజెపి ప్రభుత్వం పతనానికి నిదర్శనమని పలువురు నాయకులు అన్నారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని కోరడం తప్ప అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ పై బల ప్రయోగం చేసి గాయపరచటం అత్యంత ధారుణమని అన్నారు. జంతర్ మంతర్ విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి పైశాచిక ఆనందాన్ని కేంద్ర ప్రభుత్వం పొందుతుందని , లీకేజీ వ్యవహారంపై , విద్యార్థులపై లాఠీ ఛార్జ్ వ్యవహారంపై, రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఉద్యోగాలు అడిగితే లాఠీ చార్జ్ చేస్తారాని పలువురు నాయకులు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని ఆ హక్కును అణచివేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్, మేడ ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, జిల్లా సెక్రెటరీ కొప్పుల ప్రభావతి రెడ్డి, సామిల్, ఓబీసీ మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు,వేముల కృష్ణ ప్రసాద్, చందూలాల్, ముక్తి వెంకటేశ్వర్లు, మాలోత్ నరసింహారావు,పూర్ణ కంటి మైసరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, గుర్రం రవి, నల్లమల శివకుమార్, మజీద్ ఖాన్, పంతగాని నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 2026 జూలై 15 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా ఇప్పటివరకు అమలులో ఉన్న ఫ్రైట్ ఆన్ లారీ (ఎఫ్ ఓఎల్ ) సౌకర్యాన్ని నిలిపివేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో మార్క్‌ఫెడ్ గిడ్డంగులు లేదా రేక్ హెడ్‌ల నుంచి సరఫరా అయ్యే ఎరువులకు సంబంధించిన రవాణా ఛార్జీలను మాత్రమే రైతుల నుంచి నిర్ణయించిన రేట్ల ప్రకారం వసూలు చేయాలని సూచించారు.మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నిర్ణయించిన రవాణా ఛార్జీల జాబితాకు అనుగుణంగానే వసూళ్లు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పీఏసీఎస్) ఆర్థిక నష్టం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తోందన్నారు.ఎరువుల విక్రయానికి, రవాణా ఛార్జీల వసూళ్లకు వేర్వేరు రసీదు పుస్తకాలు నిర్వహించాలని, రైతుల సంతకాలతో ప్రత్యేక రసీదులు తప్పనిసరిగా జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి పీఏసీఎస్ కార్యాలయం, ఎరువుల విక్రయ కేంద్రంలో రవాణా ఛార్జీల వివరాలను ప్రత్యేక బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. అలాగే పీఏసీఎస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, రైతులకు రవాణా ఛార్జీలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.రవాణా ఛార్జీల వసూళ్లలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, ప్రతి లావాదేవీకి తప్పని సరిగా రసీదు ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.కంపెనీల నుంచి నేరుగా ఎఫ్ ఓఎల్ విధానంలో సరఫరా అయ్యే ఎరువులకు ఎలాంటి రవాణా ఛార్జీలు వసూలు చేయరాదని స్పష్టం చేశారు.ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంపొందించేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరించాలని, ప్రభుత్వం నిర్ణయించిన రవాణా ఛార్జీలను మాత్రమే చెల్లించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు మొత్తాలు చెల్లించవద్దని సూచించారు. ఏవైనా అక్రమ వసూళ్లు జరిగినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేయరాదని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, విక్రయ సిబ్బంది తప్పని సరిగా అమలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగువైపు రైతులు మళ్లాలి : రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం మెట్, నేటి శుభోదయ :** త్రాగునీటిని కాపాడుకుంటూ, రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కలిసి వి. వెంకటాయ పాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, గోదావరి జలాలను ఖమ్మం వైపు మళ్లించే కార్యాచరణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ప్రతి చుక్క నీటిని జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా రైతులు ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు వంటి తక్కువ నీటిఅవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఏప్రిల్ 2026 నుంచే అధికారులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ రైతులు వరి సాగుపై పట్టుబడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.1977లో వచ్చిన కరువు కంటే ప్రస్తుతం వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న సూపర్ ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమై ఉండే అవకాశముందని అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దీని ప్రభావం పెరిగి భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని, త్రాగునీటి పరిరక్షణపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఖమ్మం జిల్లాకు కృష్ణా జలాలు మాత్రమే సరిపోవని, దశాబ్దాలుగా గోదావరి జలాలను తీసుకురావాలనే ప్రజల ఆకాంక్ష ఉందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి శ్రీరాముడి పేరుతో 'సీతారామ' ప్రాజెక్టుగా నామకరణం చేశామని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాకు అందుతున్నాయని చెప్పారు.ఇంజినీర్ల సూచనల మేరకు వైరాకు తరలించిన గోదావరి నీటిని రాజీవ్ కాలువ షట్టర్లు మూసివేసి తిరిగి ఖమ్మం వైపు మళ్లించే ప్రయోగం జరుగుతోందన్నారు. మంచుకొండతో పాటు ఇతర ఎత్తిపోతల వ్యవస్థల ద్వారా చెరువులు నింపి, మంచుకొండ ఓవర్‌ఫ్లోను మున్నేరులోకి మళ్లించడం ద్వారా ఖమ్మం నగర త్రాగునీటి అవసరాలను తీర్చేప్రయత్నం చేస్తున్నామని వివరించారు. అవసరమైతే డీప్‌కట్ నుంచి మంచుకొండకు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించే అత్యవసర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.సుమారు రూ.90 కోట్లతో నిర్మించిన రాజీవ్ కాలువ వల్ల రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పరిస్థితి ఏర్పడిందని, ఇది సాగునీటి రంగంలో విశేష విజయమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సూచనలు అందించి విజయవంతంగా పూర్తి చేసిన ఇంజినీర్లను ప్రత్యేకంగా అభినందించారు.పశ్చిమాసియా యుద్ధాల ప్రభావంతో బొగ్గు, గ్యాస్ కొరత ఏర్పడి విద్యుత్ సరఫరా, యూరియా ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఇది పూర్తిగా రైతుల సంక్షేమం కోసమేనని చెప్పారు. రాజకీయ ప్రేరేపణలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.వీబీజీఆర్‌ఏఎం నిధులను వినియోగించి ఎన్ఎస్‌పీ కాలువల్లో పెరిగిన పొదలను తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు. ఖమ్మం నగరంలో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని, విద్యుత్ స్తంభాల సమీపంలో మొక్కలు నాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని, రాబోయే నెలల్లో వర్షాలు కురవకపోతే త్రాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశముందని అన్నారు. అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగిస్తూ వచ్చే జూన్–2027 వరకు త్రాగునీటి అవసరాలు తీరేలా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు.ఇప్పటి వరకు గోదావరి జలాలను వైరాకు తరలించామని, ప్రస్తుతం రాజీవ్ కాలువ షట్టర్లను మూసివేసి గోదావరి నీటిని తిరిగి ఖమ్మం వైపు మళ్లించి పాలేరు రిజర్వాయర్ ను నింపే అవకాశాలను ఇంజినీర్లు, నిపుణులు పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈ ప్రక్రియను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా త్రాగునీటి సమస్యను అధిగమించగలమనే విశ్వాసం ఉందన్నారు. అయితే వర్షాలు లేకుంటే వరి, మిర్చి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగు కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. నీరు కనిపిస్తున్నదని నిర్లక్ష్యం చేయకుండా అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం మంత్రి ఖమ్మం నగరంలోని 3, 4, 5 డివిజన్లలో యూఐడీఎఫ్ నిధులతో రూ.175 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సిఇ ఇర్రిగేషన్ శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, డిపిఓ రాంబాబు, వివి పాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.కుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి నిర్లక్ష్య స్వభావం తగదు : బిజెపి రాష్ట్ర నాయకులు



**మిడ్జిల్, నేటి శుభోదయ :** కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అత్యంత ఉపయోగకరమైన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన (PMFBY) పథకాన్ని అర్హులైన ప్రతి రైతుకూ అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహిస్తోందని భారతీయ జనతా పార్టీ నాయకులు మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వ ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, మిడ్జిల్ మండల బీజేపీ అధ్యక్షులు నరేష్ నాయక్ గారి ఆధ్వర్యంలో బుధవారం రోజున తహసిల్దార్ రాఘవేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర బీజేపీ నాయకులు ముచర్ల జనార్ధన్ రెడ్డి గారు కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ గారు. మాట్లాడుతూ:పంట నష్టపోయి ఆర్థికంగా చితికిపోతున్న రైతులకు 'ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన' ఒక కొండంత అండగా నిలుస్తోంది. అలాంటి పథకాన్ని రాష్ట్రంలో సరిగ్గా అమలు చేయకపోవడం రైతులను వంచించడమే. ప్రభుత్వం తక్షణమే స్పందించి, అర్హులైన ప్రతి రైతుకూ బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గారు మాట్లాడుతూ:రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేకపోవడం విచారకరం. ప్రధాని మోదీ గారు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, వారి పంటలకు రక్షణ కల్పించేందుకు కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాజకీయ స్వార్థంతో పథకాలను నిరోధిస్తోంది. యువ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు పల్లె తిరుపతిగారు మాట్లాడుతూ:రైతుల హక్కుల సాధన కోసం బీజేపీ యువమోర్చా ఎల్లప్పుడూ ముందుంటుంది. పంట భీమా వర్తింపజేసే వరకు, బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు లాలు, రమేష్ జీ,కిషన్ మోర్చా మండల అధ్యక్షులు చిర్ర శేఖర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ , మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షులు షహజాది బేగం గారు,ఎల్లయ్య, వస్పుల్ ఆంజనేయులు, కావలి నరేష్, భీమయ్య, విష్ణువర్ధన్, భీమయ్య, యాదయ్య, చంద్రశేఖర్, జంగయ్య, బిర్లా శేఖర్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెన్షనర్ల సదస్స



**ఖమ్మం, నేటి శుభోదయ :**

ఖమ్మంలో నేడు పెన్షనర్ల సదస్సు జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం రోటరీ నగర్ లోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో జూలై 23న పెన్షనర్ల సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య, తాళ్లూరి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఎడల అనుసరిస్తున్న విధానాలను అదే రకంగా ఉద్యోగుల, పెన్షనర్ల హెల్త్ కార్డుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్దేశించుకొనుటకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకటరెడ్డి, ఆరోగ్య ట్రస్ట్ మెంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బాకుల వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, పెన్షనర్స్ వాయిస్ పత్రిక సంపాదకులు వెంకటరెడ్డి, పైడిపల్లి శరత్ బాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పి సి వి చౌదరి, అదేవిధంగా సూర్యాపేట కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ సదస్సులో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండల పెన్షనర్స్ ఈ సదస్సులో పాల్గొంటున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా రేపు జరగనున్న సదస్సులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## దేశంలో కోల్ బెడ్ మీథేన్ అన్వేషణకు పెద్దపీట



**న్యూఢిల్లీ, నేటి శుభోదయ :**
మన దేశంలోని బొగ్గు గనుల గర్భంలో లభించే 'కోల్ బెడ్ మీథేన్' (సీబీఎం) అన్వేషణ, ఉత్పత్తికి అపారమైన అవకాశాలు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 92 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్ల (టిసి ఎఫ్) మేర సీబీఎం వనరులు ఉన్నట్లు వెల్లడించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ చంద్ర దూబే లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. పశ్చిమ బెంగాల్, అసోం, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడుతో పాటు తెలంగాణలో ఈ వనరులు విస్తరించి ఉన్నాయని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 14 సీబీఎం బ్లాకులు క్రియాశీలకంగా ఉన్నాయని తెలిపారు.సీబీఎం అభివృద్ధి కోసం 1997 విధాన సంస్కరణలు, ఆరు విడతలుగా 40 బ్లాకుల కేటాయింపు వంటి బిడ్డింగ్లతో ప్రధాన సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు ఈ కృషితో దేశ వ్యాప్తంగా 1,232 బావులు తవ్వగా, ప్రస్తుతం రోజువారీగా సుమారు 2.28 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల (ఎం ఎం ఎస్ సి ఎం డి) ఉత్పత్తి సాధిస్తున్నట్లు కేంద్రం వివరించింది.

## యాచారం మండల సర్పంచ్ ఫోరం ఎన్నిక



**ఇబ్రహీంపట్నం , నేటి శుభోదయ :**
యాచారం మండలం సర్పంచ్ ఫోరం మండల కార్యవర్గాన్ని బుధవారం మేడిపల్లిలో నిర్వహించిన సర్పంచ్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కొర్ర అరవింద్ నాయక్ మంతన్ గౌరెల్లి,ఉపాధ్యక్షులుగా.నీలం శ్రీవిద్య కురుమిద్ద,అంబోజి రమేష్,తులేకుర్ద్,ప్రధాన కార్యదర్శిగా డేరంగుల శంకర్ మల్కీజ్ గూడ,గౌరవ ఆధ్యక్షులుగా.ముచ్చర్ల సుగుణ సంపత్,నకర్తమేడిపల్లి,కార్యదర్శులుగా బోడ కృష్ణ సింగారం,కిషన్ నాయక్ నల్లవెల్లి,కోశాధికారిగా రమేష్ నాయక్ కేసీ తండా,సహాయ కార్యదర్శిగా తొట్ట రమేష్ చింతపట్ల,కార్యవర్గ సభ్యులుగా.. అనిత శరణం యాచారం,ఝాన్సీ రమేష్ తాడిపత్రి చైతన్య రాజు నానక్ నగర్, వెన్నెల శేఖర్ కొత్తపల్లి,ఈ కార్యక్రమంలో సర్పంచ్లు విజయ కుమార్,బెల్లి అశోక్ ,నక్క అలివేలు వెంకటేష్,రాజు, మంగా జంగయ్య, కౌసల్య జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా దాశరథి జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం , నేటి శుభోదయ :**
భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజాకవి, ఉద్యమ కవి దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలను తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హవీలా దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా మలిచి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహాకవి దాశరథి అని కొనియాడారు.తెలుగు విభాగాధిపతి డా. కపిల భారతి మాట్లాడుతూ దాశరథి రచనలు, కవితా వైభవం, గజల్ సాహిత్యం, తెలంగాణ ఉద్యమంలో ఆయన సాహిత్య పాత్రను వివరించారు. దాశరథి కవిత్వం తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని నింపిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు డా. నందూరి రాంబాబు, అధ్యాపకులు డా. నాగసమీర, డా. కిరణ్ కుమార్ తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
గురువారం | హైదరాబాద్
23 - 07 - 2026
www.netisubhodaya.com



## నగర పాలికలో ప్రతి బుధవారం ప్రజావాణి- మేయర్ మూడ్ గణేష్



**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :**
బుధవారం కొత్తగూడెం నగర పాలక సంస్థ కార్యాలయం లో మేయర్ మూడ్ గణేష్ అధ్యక్ష తన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతూ నగర పాలికలో మంచినీరు, విధి దీపాలు, శానిటేషన్ వంటివి ప్రధాన సమస్యలుగా ఉంటాయని, ప్రతి ఒక్క అధికారి విధులలో అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న పిర్యాదులు ఉన్న క్రింది స్థాయి అధికారి దగ్గర నుండి కాకుండా నేరుగా కమిషనర్, మేయర్ స్థాయికి రావడం సమంజసం కాదని, ఇటువంటి పరిస్థితులు ముమ్ముందు పునరావృత్తం కాకుండా మొట్ట మొదటి సారిగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు నగరపాలక ప్రజలందరికి అధికారులు అందు బాటులో ఉండి ప్రతి పిర్యాదు త్వరతగతిన పరిస్కారం అయ్యే విధంగా ప్రతి బుధవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సదుద్దేశంతో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, నగర ప్రజలందరూ ఇట్టి అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గణేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ పరిధిలో పనిచేసే అధికార యంత్రాంగం ఆయా శాఖలకు సంబందించిన ప్రజా పిర్యాదుల విషయంలో అలసత్వం వహించరాదని క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది పై ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణ లోపం లేకుండా పనులు చేయించాలని, అధికార యంత్రాంగం నగరపాలక సంస్థ పనితీరుపై ప్రజలందరికి నమ్మకం పెరిగేలా ప్రతిఒక్కరు చిత్తశుద్ధితో విధుల్లో నిమగ్నం కావాలని సూచనలు చేశారు. ఇక నుండి జటిలమైన సమస్యలు తప్ప వేరే ఏ చిన్న సమస్యలు క్షేత్ర స్థాయి పరిధి దాటి పై వరకు రాకుండా సంభదిత అధికారులు చూసుకోనియెడల చర్యలు తీసుకోవడంలో వెనకాడబొమని అధికారులు అందరు పూర్తి సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులందరు మేయర్ చేసిన సూచనల మేరకు పనిచేసే విధంగా ఒక పటిష్ట ప్రణాళిక రూపొందించి పిర్యాదులన్నీ త్వరతగతిన పరిస్కారం అయ్యేవిధంగా చర్యలు చెపడతామని అన్నారు. మొత్తము ప్రజావాణి పిటిషన్ 26 వచ్చినవి. ఇందులో, పారిశుద్ధ్యము 6, టౌన్ ప్లానింగ్ 5, ఇంటి పన్నులు 4, ఇంజినీరింగ్ విభాగము 5, చేయూత పెన్షన్ 4, ఇందిరమ్మ ఇండ్లు సంబంధించినవి 2 వచ్చినవి అని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ విజయానంద్ , మేనేజర్ సత్యనారాయణ, ప్రసాద్ , ఆర్ ఓ రవీందర్ , టీ పి ఓ నవీన్ , డీ ఈ శ్రీనివాసరావు , శానిటరి ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్ , డీఎంసి రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేత



**నిజామాబాద్ రూరల్ సిరికొండ , నేటి శుభోదయ :**
సిరికొండ మండలం లోని పొత్నూర్ గ్రామానికి చెందిన ఒంటరి మహిళల బద్దుల బాలమణికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్దన్ రెడ్డి బుధవారం అందజేశారు. ఆమె భర్త మృతి చెందగా, చూపు కోల్పోయిన బలమణి కూతురు వివాహం అనంతరం అత్తారింటికి వెళ్లగా, కుమారుడు ఉపాధి కోసం విదేశానికి వెళ్లాడు. ఇలాంటి నిరాశ్రయ, నిరుపేద మహిళకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.

## సిరికొండ మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా లంక సుమన్ ఏకగ్రీవ ఎన్నిక



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, నేటి శుభోదయ :**
సిరికొండ మండల పంచాయతీ కార్యదర్శుల నూతన అధ్యక్షుడిగా రామడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి లంక సుమన్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన సుమన్ ను మండల పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తారాచంద్, చక్రపాణి, దినేష్, ప్రవీణ్, నాగరాజు, శ్రీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బక్కచింతలపాడు గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నిర్మించిన నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం, నేటి శుభోదయ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బక్కచింతలపాడు గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నిర్మించిన నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను, పలకలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో సమావేశమై పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్య అనేది ప్రతి చిన్నారి భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులు కూడా నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, క్రమశిక్షణ, విద్యార్థుల నైతిక విలువలు, హాజరు శాతం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించాలని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, వీటి ద్వారా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని చెప్పారు. అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు మూఢ నమ్మకాలను నమ్మకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని తెలిపారు. ఆరోగ్య సమస్యలకు వైద్య చికిత్సే సరైన మార్గమని వివరించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచనలు చేశారు. డెంగీ, మలేరియా వంటి వర్షాకాల వ్యాధుల లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు.
గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు అవసరమైన టీకాలు పూర్తిగా వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచనలు చేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, ఎస్బి 2 ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, యంఈఓ రమణ, కాంట్రాక్టర్ సంతోష్, సర్పంచ్ లక్ష్మి , ఉపాధ్యాయురాలు సౌజన్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు



**తల్లాడ, నేటి శుభోదయ :**
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో బుధవారం నుంచి గ్రామ స్థాయిలో రైతులకు నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలపై బుధవారం తల్లాడ రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.డి. తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఎం పిడిఓ శ్రీధర రాజు అధ్యక్షతన, పశుసంవర్ధక శాఖ జేడిఏ డాక్టర్ బి. పురంధర్ ముఖ్య అతిథిగా వ్యవసాయ, అనుబంధ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడిఏ డా. బి. పురంధర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలు, అపరాలు, మిల్లెట్స్ సాగు చేయాలని సూచించారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, పశుగ్రాస సాగు, తాగునీటి సంరక్షణపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.ఎం పిడిఓ శ్రీధర రాజు మాట్లాడుతూ గ్రామసభలు, రైతు సమావేశాలు, మైక్ ప్రచారం, కరపత్రాలు తదితర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రతి రైతుకు ఎల్‌నినో ప్రభావం, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.డి. తాజుద్దీన్ మాట్లాడుతూ వాతావరణ శాఖ మరియు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు బుధవారం నుండి ప్రతి గ్రామంలో ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, నీటి పొదుపు పద్ధతులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లాడ మండలానికి సంబంధించిన ఖరీఫ్–2026 రైతు వారపు సలహా పత్రాన్ని జేడిఏ డా. బి. పురంధర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మంగాపురం సర్పంచ్ నరసింహారావు, గోపాలపేట సర్పంచ్ సుధారాణి, తెల్లగారం సర్పంచ్ కాళోజీ, నూతనకల్ సర్పంచ్ శ్రీదేవి, రేజర్ల సర్పంచ్ రాధ, తల్లాడ ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఇరిగేషన్ శాఖ ఏఈ నవ్య, ఏఈ అరుణ , ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ఏఈ హనుమంతు , వీరబాబు, విద్యుత్ శాఖ ఏఈ ప్రసాద్,ఏఈ కృష్ణకాంత్, పశుసంవర్ధక శాఖ డా. రాజు, నాగరాజు, వరలక్ష్మి , డీఆర్ డిఏ ఏపిఓ కోటయ్య, ఉద్యానవన అధికారి వినోద్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా విజయవంతం : నూతి





**ఖమ్మం, నేటి శుభోదయ :**
రానున్న రోజులో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేసి చూపిస్తాం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఏ ఐ సి సి ఆదేశానుసారం, టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ,ప్రతిపక్ష నాయకుల అరెస్టు ను ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ పై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి ఖమ్మం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నిరసన ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏ ఐ సి సి ఆదేశానుసారం, టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ అప్రజాస్వామిక అరెస్టు ను నిరసిస్తూ నీట్ పేపర్ లీక్ పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ శ్రేణులతో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి ఖమ్మం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన ధర్నా నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అప్రజాస్వామిక అరెస్టు ను ఖండిస్తున్నామని, నీట్ పరీక్ష నిర్వహించలేని దద్దమ్మ కేంద్ర ప్రభుత్వం అని, విద్యార్థులు,నిరుద్యోగులు డిల్లీ వీధుల్లో ఆందోళన చేస్తుంటే ప్రధాని మోడీ మౌనంగా ఎందుకు అని శాంతియుతంగా నిరసనలు చేసే యువతపై అత్యంత పాశవికంగా లాఠీ చార్జి ని ఖండిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండిస్తూ నీట్ పేపర్ లీక్ పై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ, నిరసన ధర్నా నిర్వహించామని కేంద్ర ప్రభుత్వం నిరంకుశపాలనకు చరంగీతం పాడాలని , కేంద్ర ప్రభుత్వ పతనానికి కథం తొక్కిన యువతే నిదర్శనమని అదే విధంగా తెలంగాణాలో గత ప్రభుత్వ హయాంలో పరీక్షలు నిర్వహించలేని అసమర్థ పాలకులను గద్దె దించారని అన్నారు. సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం నీట్ పేపర్ లీక్ పై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని యావత్ భారత్ యువత భవిష్యత్తు ను అంధకారంలోకి నెట్టిందని రాహుల్ గాంధీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాద్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, రంగా జనార్దన్,సహేల జావేద్, పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బండి మాధవరావు,పి ఏ సీ ఎస్ చైర్మన్ రావూరి సైదు బాబు,విప్లవ కుమార్,యర్రం బాలగంగాధర్ తిలక్,మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,దుద్దుకూరి వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, రాపర్తి శరత్,మిక్కిలినేని మా మంజులనరేంద్ర, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, నగర మైనారిటీ అద్యక్షులు అబ్బాస్ బేగ్, జిల్లా కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు పట్టాభి,కిలారు అనిల్ కుమార్, బచ్చలకూర నాగరాజు,దామా స్వరూప, ముక్రం అలీ ఖాన్,గాదెల ఝూన్సీ, శంకర్ నాయక్,ఫతే అహ్మద్, భానోత్ వినోద , మద్దినేని రమేష్,లింగాల రవికుమార్,జిల్లా కాంగ్రెస్ ఓ బి సి సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ,గడ్డికొప్పుల ఆనందరావు, రజీభాయ్, దివ్య ,జహీర్ భాయ్, బీరెడ్డి రమేష్, ఫరీద్ ఖాద్రి,ఆసిఫ్, పంది రాజు గౌడ్, ప్రతిభారెడ్డి,అన్నపూర్ణ యశ్వంత్, కందుల శ్రీను,వీరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై పోలీసు చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం



**వైరా, నేటి శుభోదయ :** ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును వినియోగిస్తున్న ప్రతిపక్ష నాయకులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వైరా శాసనసభ్యులు శ్మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై ఢిల్లీలో జరిగిన పోలీసు చర్యను నిరసిస్తూ వైరా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూదేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థుల సమస్యలు, పరీక్షల పారదర్శకత, నిరుద్యోగ యువత ఆవేదన వంటి కీలక అంశాలపై సమాధానం కోరడం ప్రతిపక్ష బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీపై పోలీసు చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగించే పరిణామమని అన్నారు.దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి నాయకులు ప్రజల సంక్షేమాన్ని పరమ లక్ష్యంగా పెట్టుకుని పనిచేశారని గుర్తుచేశారు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ యువత, విద్యార్థులు, రైతులు, కార్మికుల సమస్యలను రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్నారని చెప్పారు. అలాంటి నాయకుడిపై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి, పార్లమెంటరీ వ్యవస్థకు, విభిన్న అభిప్రాయాల గౌరవానికి భంగం కలిగించే చర్యగా అభివర్ణించారు.విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో, త్యాగాలతో విద్యను అభ్యసిస్తుంటే, వ్యవస్థలో ఏర్పడుతున్న లోపాలు వారి ఆశయాలను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై సమాధానం కోరిన వారిపై కేసులు, అరెస్టులు, అణచివేత చర్యలు చేపట్టడం సమస్యలకు పరిష్కారం కాదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో అధికార పక్షం విమర్శలను స్వీకరించి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కలిగి ఉంటుందని, కానీ ప్రస్తుతం ప్రశ్నించే స్వరాలను అణగదొక్కడానికి ప్రయత్నించడందురదృష్టకరమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించే ప్రతిపక్ష నాయకులపై చర్యలు తీసుకోవడం కంటే, ఆ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.దేశ యువత, విద్యార్థుల భవిష్యత్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తనపోరాటాన్నికొనసాగిస్తుందని, ప్రజల తరఫున ప్రశ్నించే హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోదని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, విద్యార్థి నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీపై జరిగిన పోలీసు చర్యను ఖండించారు.

## సిరికొండలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన



**సిరికొండ, నేటి శుభోదయ :** సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన మరియు మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులు, రాహుల్ గాంధీపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రం యత్నిస్తోందని మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని కూడా వారు తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బకారం రవి, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ వీరు, ఉపాధ్యక్షుడు మొట్టల రాము, దేగాం సాయన్న,రాజేందర్ గౌడ్,అసిఫ్,స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంపూర్ లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, కామినేని హాస్పిటల్ – ఎల్.బి.నగర్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), కంటి సంబంధిత సమస్యలపై ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి వైద్యుల మందులు అందించారు.అలాగే జ్వరం, జలుబు, శారీరక బలహీనత, నొప్పులు తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు అవసరమైన మందులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు.గ్రామ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే సంకల్పంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం గ్రామస్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కామినేని హాస్పిటల్ –ఎల్.బి. నగర్ వైద్య బృందానికి గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, గ్రామ సెక్రెటరీ రవీందర్ ,జి పి ఓ శ్రీశైలం వార్డు సభ్యులు: సప్పిడి సునీత, శివ, దొరిబాయి లాలమ్మ– జంగయ్య,కటికల మధు యాదవ్, కాకి రాము,పెరుమళ్ళ నరేష్, రాంపూర్ చెరువు చైర్మన్ చిలికం బిక్షపతి గారు, జనరల్ సెక్రెటరీ చిల్కం శేఖర్ డైరెక్టర్లు: తిక్కల యాదయ్య, తిక్కల మహేష్,మాజీ సర్పంచ్ మనమ్మ–యాదయ్య,మాజీ ఎంపిటిసి కటికల భీమమ్మ–యాదయ్య, హనుమాన్ మాజీ టెంపుల్ చైర్మన్ జానయ్య, లక్ష్మీ వెంకటేశ్వర మాజీ టెంపుల్ చైర్మన్ ముక్తాల రాఘవేందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, గ్రామ



పెద్దలు: ముక్తాల నరసింహా, యామ లక్ష్మణ్, తిక్కల అంజయ్య, షర్ఫుద్దీన్, యువ నాయకులు:రొయ్యల రమేష్, బోదాస్ నరసింహా, రొయ్యల మహేష్, రొయ్యల పెద్దయ్య,చిలుకం నరేష్, తిక్కల శివ,వినోద్,రొయ్యల అనిబాబు, తదితరులు పాల్గొన్నారు...

## భూములు కోల్పోతున్న రైతుల పక్షాన భూ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**ఇబ్రహీంపట్నం , నేటి శుభోదయ :** యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామంలో ప్రతిపాదిత పారిశ్రామిక పార్కు కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు నిరాహార దీక్ష ప్రారంభించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ, పారిశ్రామిక పార్కు కోసం సర్వే నెంబర్లు 19, 68, 127లలో మొత్తం 677.29 ఎకరాల భూమిని అధికారులు సర్వే చేశారని, అయితే ఆ సర్వేలో అనేక లోపాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. రైతుల అభిప్రాయాలను పట్టించుకోకుండా, వారి హక్కులను కాలరాస్తూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని మండిపడ్డారు.నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రైతుల ప్రాణాధారమైన భూములను ప్రభుత్వం తీసుకుంటే అందుకు తగిన న్యాయం చేయాలని, ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత ధరల ప్రకారం పరిహారం నిర్ణయించడం రైతులకు తీవ్ర అన్యాయం అవుతుందని పేర్కొన్నారు.వాస్తవంగా రైతుల పేర్లపై ఉన్న రికార్డు భూమి ఎంత, రైతులు సంవత్సరాలుగా సాగు చేస్తున్న కబ్జా భూమి ఎంత అనే విషయాన్ని అధికారులు స్పష్టంగా వెల్లడించాలని కోరారు. సాగు చేస్తున్న భూములకు సరైన పరిహారం అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కబ్జాలో ఉన్న భూములకు పరిహారం చెల్లింపుపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదని, దీనిపై వెంటనే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూ సేకరణలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఏడీ సర్వేయర్ ఆధ్వర్యంలో రీ–సర్వే నిర్వహించాలని కోరారు.భూ సేకరణ మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని, రికార్డు భూములు మరియు కబ్జా భూములకు సంబంధించిన పరిహార చెక్కులను ఒకేసారి పంపిణీ చేయాలని అన్నారు. సర్వేలో నమోదు చేసిన రైతుల వివరాలు,ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్, "రైతుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది. రైతులకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం ఆగదు. అధికారులు రాజకీయ నాయకులు, భూ కబ్జాదారుల ప్రయోజనాలను కాకుండా రైతుల ప్రయోజనాలను కాపాడాలి. రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలి" అని అన్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు ఈ దీక్ష కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు..

## వినాయకపురం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ తుకారాం రాథోడ్ బుధవారం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ రక్తపరీక్ష కేంద్రాల ఇన్‌చార్జీల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అన్ని రక్తపరీక్ష కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణకు సంబంధించిన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. సర్టిఫైడ్ ఎంబీబీఎస్ వైద్యుల సూచనల మేరకే పరీక్షలు నిర్వహించాలని, ల్యాబ్ నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా అర్హతతో కూడిన శిక్షణ పొందివుండాలని తెలిపారు. పరీక్షలకు వినియోగించే రియాజెంట్లు గడువు తేదీలోపు ఉండాలని ఆదేశించారు. ల్యాబ్‌ల లో గుర్తించిన మలేరియా, డెంగీ పాజిటివ్ కేసుల వివరాలను వెంటనే సంబంధిత వైద్య అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గిరిజన సమగ్ర అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి నిర్ణయించిన పరీక్షల రుసుములనే వసూలు చేయాలని స్పష్టం చేశారు. వైద్యాధికారులు డాక్టర్ రాందాస్, డాక్టర్ నౌసిన్ మాట్లాడుతూ ల్యాబ్ నిర్వాహకులు వైద్య శాఖ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పూర్తి నిర్ధారణ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ సొంతంగా చికిత్స చేయరాదని హెచ్చరించారు.ఈ సమావేశంలో రెండు మండలాలకు చెందిన ల్యాబ్ ఇన్‌చార్జీలు, వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసంలో మెహందీ (గోరింటాకు) వేడుకలు ఘనంగా నిర్వహింపు



**సదాశివపేట, నేటి శుభోదయ :** ఆషాఢ మాసం సందర్భంగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావించే మెహందీ (గోరింటాకు) వేడుకలను వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ అధ్యక్షులు గాంధీగారాజు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. గోరింటాకు శుభానికి, సౌభాగ్యానికి, ఆనందానికి ప్రతీకగా భావిస్తారని, మహిళలు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఈ వేడుకలను నిర్వహించడం భారతీయ సంస్కృతికి నిదర్శనమని తెలిపారు.మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, 26వ వార్డు కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో వర్షాకాలం ప్రారంభమయ్యే నేపథ్యంలో గోరింటాకు శరీరానికి చల్లదనాన్ని అందించడంతో పాటు ఆరోగ్యపరంగా కూడా ఉపయోగకరమని ఆయుర్వేదంలో పేర్కొన్నారని తెలిపారు. అలాగే ఇది చేతులకు అందాన్ని చేకూర్చడంతో పాటు మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుందని అన్నారు.సంగారెడ్డి జిల్లా మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు అని మిశెట్టి అన్నపూర్ణ మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరా
లకు పరిచయం చేస్తూ ఆషాఢ మాసంలో గోరింటాకు వేడుకలను ప్రతి కుటుంబం ఉత్సాహంగా నిర్వహించాలని, సంప్రదాయ విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, లలిత, మంజుల, సావిత్రి, నర్మదా, జ్యోతి, కవిత, అనూష, సాధన, స్వరూప, శ్రీదేవి, రమా, సంధ్య, మల్లేశ్వరి, అర్చన, మల్లమ్మ, చామంతి, ఈశమ్మ, మీనా, శంకరమ్మ, వసంత, సిద్ధమ్మ, దేవి, అపర్ణ, అన్నక్క, నిర్మల, షీలా మహేశ్వరి, ఉమా, అరుణ, మంజుల, పద్మ, లత, అనురాధ, సుధారాణి, అఖిల, విద్య, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామంలో... బస్సు సౌకర్యం కల్పించండి





**ఏన్కూర్ , నేటి శుభోదయ :** మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పీకే బంజరా గ్రామస్తులు కోరారు. ఏన్కూరు మండల పరిధిలోని పీ కే బంజారా రైతు ధారావత్ రాజేందర్ "నేటి శుభోదయ "ప్రతినిధి ఎమ్మెస్ గోపాలరావు తో మాట్లాడుతూ..... మా గ్రామంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో అనేకమంది విద్యార్థులు అవస్థలు పడుతున్నారని దీంతో ఖమ్మం నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో రెండు ట్రిప్పులు వచ్చేదని ప్రస్తుతానికి బస్సు ఒకే ట్రిప్ రావటంతో అదే గ్రామానికి చెందిన విద్యార్థులు, ప్రజలు అనేక అవస్థలు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారని, ప్రజల రవాణా సౌకర్యార్థం స్పందించి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలని మండల అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు.

## ఉచిత హోమియోపతి వైద్య శిబిరం



**ఏన్కూర్, నేటి శుభోదయ :**
ప్రసిద్ధ హోమియోపతి వైద్యులు, ఆధ్యాత్మిక వేత్త మాస్టర్ ఇక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె.) 100వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 'మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ' ఆధ్వర్యంలో ఏన్కూరు మండల పరిధిలోని తిమ్మరావుపేట గ్రామంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.మాస్టర్ ఇ.కె. శతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా మొత్తం 100 గ్రామాల్లో ఉచితంగా వైద్య సేవలు అందించాలనే బృహత్తర లక్ష్యంతో సేవా సంస్థ ప్రతినిధులు ఈ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ శిబిరాన్ని సంస్థ ప్రతినిధులు తమ్మన మురళి, వుగ్గం మూర్తి, వేగినాటి నరసింహారావు, రామాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన హోమియోపతి మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు, దీర్ఘకాలిక సమస్యల నివారణకు హోమియోపతి వైద్యం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని నిర్వాహకులు సూచించారు. మాస్టర్ ఇ.కె. ఆశయ సాధనలో భాగంగా నిరుపేదలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ధ్యేయంగా ఈ 100 గ్రామాల ఉచిత వైద్య సేవా కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## కూకట్‌పల్లి బస్ స్టాప్ వద్ద పాదచారుల భద్రత ప్రశ్నార్థకం





**కూకట్‌పల్లి , నేటి శుభోదయ :**
నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన కూకట్‌పల్లి బస్ స్టాప్ జంక్షన్‌లో ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు ప్రాణాలను పణంగా పెట్టి రోడ్డు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. మెట్రో పిల్లర్ల కింద, భారీ ట్రాఫిక్ మధ్య జీబ్రా క్రాసింగ్‌పై వాహనాలు ఆగకపోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు గుంపులుగా రోడ్డు దాటుతుండగా బస్సులు, కార్లు, బైకులు, ఆటోలు నిరంతరం దూసుకెళ్తున్నాయి. దీంతో ప్రతి క్షణం ప్రమాదం పొంచి ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు భయాందోళనల మధ్య రోడ్డు దాటాల్సి వస్తోంది.స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఈ ప్రాంతంలో వెంటనే పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎఫ్ ఓ బి లేదా సిగ్నల్ ఆధారిత ప్రత్యేక పాదచారి క్రాసింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసులు, షీ టీం సిబ్బంది, పోలీస్ పెట్రోలింగ్ వాహనం నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.అనుకోని ప్రమాదం జరిగితే వెంటనే స్పందించే వ్యవస్థ కూడా ప్రస్తుతం కనిపించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రద్దీ ప్రాంతంలో తక్షణమే భద్రతా చర్యలు చేపట్టకపోతే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ప్రజల డిమాండ్లు:కూకట్‌పల్లి బస్ స్టాప్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేదా స్కైవాక్ ఏర్పాటు చేయాలి.ప్రత్యేక పాదచారి సిగ్నల్ వ్యవస్థను అమలు చేయాలి.ట్రాఫిక్ పోలీసులు, షీ టీం, పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేయాలి.ట్రాఫిక్ నియంత్రణతో పాటు పాదచారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.కూకట్‌పల్లి బస్ స్టాప్ వద్ద ప్రతిరోజూ వేలాది మంది ప్రాణాలను పణంగా పెట్టి రోడ్డు దాటుతున్న ఈ పరిస్థితిపై జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు, హైదరాబాద్ మెట్రో రైలు అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ చైతన్యలో ఐబీఎం ఆధ్వర్యంలో 'ఏఐ టూల్స్ అప్లికేషన్స్' వర్క్‌షాప్

**ఖమ్మం, నేటి శుభోదయ :** స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రీసెర్చ్, ఖమ్మంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఐబీమ్ స్కిల్సబిల్డ్ ప్రోగ్రాం సహకారంతో "ఏఐ టూల్స్, అప్లికేషన్స్ " అంశంపై 4 రోజుల వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ) లో వస్తున్న తాజా పరిణామాలు, పరిశ్రమల్లో ఏఐ వినియోగం, జనరేటివ్ ఏఐ , ప్రాంప్ట్ ఇంజనీరింగ్ , ఏఐ ఆధారిత కెరీర్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించడం కోసం వర్కుషాప్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ఐ బి మ్ స్కిల్స్ తెలంగాణ హెడ్ ,రాఘవేంద్ర గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను అందిపుచ్చుకొని, ఏఐ వంటి ఆధునిక సాంకేతికతల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి అని కృత్రిమ మేధస్సు భవిష్యత్తు ప్రపంచాన్ని నిర్దేశించే సాంకేతికతగా రూపుదిద్దుకుంటోందని, విద్యార్థులు ఏఐ ఆధారిత నైపుణ్యాలను అలవర్చుకుని ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఐబిఎం స్కిల్స్ బులిడి వంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు బలమైన పునాది వేస్తున్నాయి అని, ఇటువంటి పరిశ్రమ ఆధారిత శిక్షణా కార్యక్రమాలను ఎంపిక చేసిన కళాశాలలో నిరంతరం నిర్వహిస్తాం అని తెలిపారు.కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ నేటి ఉద్యోగ ప్రపంచంలో డిగ్రీతో పాటు నైపుణ్యాల పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది అని ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పొందుతారు అని పేర్కొన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ "విద్యార్థులు ఐబీమ్ స్కిల్సబిల్డ్ అందించే కోర్సులు, సర్టిఫికేషన్లు డిజిటల్ క్రెడెన్షియల్స్‌ను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలి. భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సిద్ధమయ్యేలా శ్రీ చైతన్య



ఎల్లప్పుడూ ఉత్తమ అవకాశాలను కల్పిస్తూనే ఉంటుంది అని అన్నారు.కలశాల ప్రిన్సిపాల్ డా. జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో అందించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అభ్యసించి, ఏఐ సాంకేతికతను విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణలలో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.కళాశాల డీన్ డాక్టర్ వీ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం, ఆవిష్కరణాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు చేరవేయడానికి సంస్థ నిరంతరం వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపేకతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొనింటి మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

**సంగారెడ్డి ప్రతినిధి, నేటి శుభోదయ :** ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తెలంగాణ రాష్ట్ర డీజీపీ C.V ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో పెరుగుతున్న జనాభా, పారిశ్రామిక విస్తరణ, ట్రాఫిక్ సమస్యలపై ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తక్షణమే అప్‌గ్రేడ్ చేయడంతో పాటు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.జహీరాబాద్ పట్టణ జనాభా లక్షకు పైగా చేరుకోవడం, ఇటీవల ఐదు గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడం, పట్టణ పరిసర ప్రాంతాల్లో అనేక చిన్న, పెద్ద పరిశ్రమలు ఏర్పడటంతో వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు ఇక్కడ నివసిస్తూ ఉపాధి పొందుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, వేగవంతమైన పోలీసింగ్ అందించాలంటే పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడం



అత్యవసరమని పేర్కొన్నారు.అలాగే పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రత, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా డీజీపీని కోరారు.ఈ అంశాలపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకునే దిశగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**షాబాద్, నేటి శుభోదయ :**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీస సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లైన అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రెడిటేషన్ కార్డుల మంజూరు, కార్పొరేట్ వైద్యం అందేలా ఉచిత హెల్త్ కార్డుల పునరుద్ధరణ, కుటుంబాలకు భరోసానిచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్(ప్రమాద బీమా)సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులంతా విభేదాలు వీడి ఒకే తాటిపైకి వచ్చి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ ... మండల స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ల సూచనల మేరకు ఈ నెల 20 నుండి జిల్లా వ్యాప్తంగా విస్తృత0గా పర్యటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గ, మండల కమిటీలను ఈ సందర్భంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు లేదా అక్రమ కేసులు నమోదైతే యూనియన్ తీవ్రంగా స్పందించి, లీగల్ సెల్ ద్వారా పూర్తి న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో జర్నలిస్టుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో చేవెళ్ల నియోజకవర్గంలో హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, సూర్యనారాయణ, రమేష్,ఈసీ సభ్యులు ఇలియాజ్ షరీఫ్,చేవెళ్ల నియోజకవర్గ





అధ్యక్షుడు రెడ్డిమోని యాదయ్య, షాబాద్ మండల మాజీ అధ్యక్షుడు పోనమోని రమేష్ యాదవ్, గోవర్దన్ రెడ్డి, కరుణాకర్ చారి, మల్లేష్ తదితరులున్నారు. షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నికనూతన అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్, గౌరవ అధ్యక్షుడిగా నాగని రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కడమంచి నర్సింలు, ఉప్పు శ్రీనివాస్, పోనమోని వెంకటేష్ యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా బర్క నరేందర్, ముక్కు లక్ష్మణ్, జానంపేట శివరాజ్ గౌడ్, కోశాధికారిగా పూర్ణచందర్ గుప్తా, ఈసీ మెంబర్లుగా చిలకమర్రి అనిల్, యాదగిరి రాజేష్, మధు, రాజేందర్, రవి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## తొలి ఏకాదశి సందర్భంగా గోదావరి నది వద్ద పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

**మంథని, నేటి శుభోదయ :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరి నది వద్దకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుద్ధ్య, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పరిశీలించారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోదావరి ఘాట్ పరిసరాల్లో చేపట్టిన శుభ్రత పనులు, చెత్త తొలగింపు, భక్తుల రాకపోకలకు అనువుగా ఏర్పాటు చేసిన మార్గాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పండుగ రోజున పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి స్నానానికి తరలివచ్చే అవకాశమున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, తొలి ఏకాదశి సందర్భంగా భక్తులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా



ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, పారిశుద్ధ్య సిబ్బంది ప్రత్యేక విధుల్లో ఉండి నిరంతరం శుభ్రత పనులు నిర్వహిస్తారని చెప్పారు. ఘాట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా భక్తులు కూడా పరిశుభ్రత పాటిస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బుట్టలను వినియోగించాలని, అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణ యత్నం

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 142లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు యత్నించిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న ఖమ్మం రూరల్ జీపీఓ కోటేశ్వర రావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ జరుగుతున్న పనులను నిలిపివేశారు. ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత వ్యక్తులను ఆదేశించారు.ఈ సందర్భంగా జీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఘటనపై సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి, భూమికి సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించినట్లు తెలిసింది. ప్రభుత్వ



భూములపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## రాంపూర్ తిమ్మయ్య కుంటలో చెత్త వెయ్యొద్దని అధికారులకు విన్నతి

**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ శివారులోని తిమ్మయ్య కుంటలో చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలు పడేస్తుండటంతో కుంట కలుషితమవుతోందని చేపలు చనిపోతున్నాయని స్థానిక ముదిరాజ్ సోదరు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై తలకొండపల్లి ఎమ్మార్వో కే.రమేష్,ఆర్ఐ శ్రీకాంత్ ,తలకొండపల్లి ఎంపీఓ మరియు స్థానిక సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులకు బుధవారం రాంపూర్ గ్రామ మత్స్యకార సొసైటీ చైర్మన్ చిల్కం బిక్షపతి ముదిరాజ్, వైస్ చైర్మన్ సప్పిడి కృష్ణయ్య ముదిరాజ్,మత్స్యశాఖ రాంపూర్ సెక్రెటరీ చిల్కం శేఖర్ ముదిరాజులతో పాటు మరి కొందరు ముదిరాజ్ సోదరులు కలిసి వినతిపత్రం ఇచ్చారు.తిమ్మయ్య కుంటలో చెత్త పడేయడం వల్ల చేపలన్నీ చనిపోతున్నాయని,నీరు కలుషితమై జీవరాసులు,పశువులు తాగేందుకు పనికిరాకుండా పోతోందని ముదిరాజ్ సోదరులు ఆవేదన వ్యక్తం చేశారు. హదీంతో తమ జీవనాధారమైన చేపల పెంపకం నష్టపోతోందని మత్స్యకారులు వాపోయారు.తిమ్మయ్య కుంటలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని,అవగాహన కల్పించాలని, చెత్త సేకరణను క్రమబద్ధీకరించాలని ఎమ్మార్వోను కోరారు.ఎమ్మార్వో, ఎంపీఓ స్థానిక సర్పంచూ సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిపిఓ శ్రీశైలం,రాంపూర్ గ్రామ ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు సప్పిడి పాండు, ఉపాధ్యక్షులు రొయ్యల రమేష్,రాంపూర్ గ్రామ మత్స్యకార సొసైటీ శాఖ డైరెక్టర్లు తిక్కల యాదయ్య,తిక్కల మహేష్,సప్పిడి రమేష్,సప్పిడి యాదమ్మ,సప్పిడి జంగయ్య,మియ్యాడి అమృత మరియు ముదిరాజ్ సోదరులు,ముదిరాజ్ సప్పిడి శివకుమార్ ముదిరాజ్, రొయ్యల మహేష్ ముదిరాజ్, చిల్కం నరేష్ ముదిరాజ్, తిక్కల శివ ముదిరాజ్, రొయ్యల మల్లేష్,ముక్తాల మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జల్లేపల్లి లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో బి ఎల్ ఓ ల సమావేశం

**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో మండల ఎన్నికల అధికారి లూదర్ విల్సన్ (ఎం ర్ ఓ) ఆదేశానుసారం పంచాయతీ కార్యదర్శి, అబ్దుల్ రహీం అధ్యక్షతన రాష్ట్ర ఎన్నికల కమిషన్ జి ఓ అమలులో భాగంగా బిల్ ఓ సూపర్ వైజర్ (ఆర్ ఐ) వహీదా సూచనలతో బుధవారం నాడు బి ఎల్ ఓల సమావేశం గాదరి మలుసూరమ్మ (పి ఎస్ 19) జల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో జరుగుతున్న ఓటర్ల వివరాలను పరిశీలించారు. ముఖ్యంగా మరణించిన(డెత్)వారి ఓట్లు, వలసవెళ్లిన వారి (షిఫటెడ్)మరియు డబుల్ ఓటు ఉన్నవారిని ,తొలగించే క్రమాన్ని వారు క్షుణ్ణంగా పరిశీలించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, తెలుగుదేశంపార్టీల తరపున హాజరైన వివిధ పార్టీల నాయకులు తొలగించిన వారి ఓట్లపై సుదీర్ఘంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చారు అన్ని పార్టీల నాయకులు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి తొలగించిన ఓట్లను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ (గ్రామ ఉపసర్పంచ్)మహిళా నెంబర్ రేఖ



భద్రకాళి, వార్డు మెంబర్ తేజావత్ ఉపేందర్, గ్రామ కాంగ్రెస్ యూత్ లీడర్ తురక వేణు, బి ఆర్ఎస్ మండల నాయకులు పోట్ల జగదీష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ ,యూత్ నాయకులు భాషబోయిన తనయ్ ప్రకాష్, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు వల్లభనేని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లోనే నిమగ్నమైన రాములన్న





**ఖమ్మం, కారేపల్లి, నేటి శుభోదయ :** వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మండల పరిధిలోని చీమలపాడు, పాటిమీద గుంపు గ్రామాల్లో విస్తృతంగా బుధవారం పర్యటించారు. రాములు నాయక్ కి ప్రజలు స్వాగతం పలికారు. ప్రజల్లోనే నిమగ్నమైన రాములు నాయక్ భవిష్యత్తులో నేను మీకు అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. దీంతో పలు గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యేకు వివిధ పార్టీల నాయకులు కలిసి సార్ మళ్లీ మీరే రావాలి అంటూ తెలిపారు. పాటిమీద గుంపు గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ ఆర్.ఎం.పి పోతురాజు రమేష్ తండ్రి పోతురాజు కృష్ణయ్య దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. అంతకు ముందు చీమలపాడు గ్రామానికి చెందిన పాటి కోటయ్య అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల మరణించిన బసవ రాంబాబు చిత్ర పటానికి నివాళులుర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, గ్రామీణ వైద్యుల సంక్షేమ జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరపు వెంకటచారి, సొసైటీ వైస్ చైర్మన్ సర్పంచ్ ధారావత్ మంగీలాల్, మాజీ ఎంపీటీసీ ధరంసొత్ శంకర్, మాజీ సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బానోత్ శంకర్, మౌనిక, రాంజీ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు పాటి శ్రీను, అజ్మీర భిక్కు లాల్, బానోత్ ప్రసాద్, వీరబాబు, దారావత్ పూల్సింగ్, ఇస్లావత్ రాజాకుమార్, శీలంశెట్టి రాంబాబు, వెంకన్న, పాటి రమేష్, గుగులోతు హారు, భూక్య రాంకిషోర్, తదితరులున్నారు.

## ప్రజా సమస్యపై స్పందించిన మాజీ సర్పంచ్

### : నిలిచిన వర్షపు నీటిని తొలగించి ఉదారత!





**నిజామాబాద్ రూరల్ సిరికొండ , నేటి శుభోదయ :** సిరికొండ మండలం తాళ్లరామడుగు గ్రామంలో నిత్యం ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోయి గుంతలు చెరువులను తలపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది ఈ సమస్యను తీవ్రంగా నిర్లక్ష్యం చేయడంతో బాటసారులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ పరిస్థితిని గమనించిన మాజీ సర్పంచ్ నక్క రాజేశ్వర్(బి జె పి జిల్లా ఉపాధ్యక్షులు) తక్షణమే స్పందించారు. అధికారుల కోసం వేచి చూడకుండా స్వయంగా రంగంలోకి దిగి, కర్ర సాయంతో రోడ్డు పక్కన కాలువ చేసి గుంతల్లో నిలిచిన నీటిని బయటకు మళ్లించారు. రోడ్డుపై నీటిని తొలగించి రాకపోకలకు వీలు కల్పించడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు మాజీ సర్పంచ్ రాజేశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు."అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల సమస్యలే ముఖ్యం" అని నిరూపించిన మాజీ సర్పంచ్ చొరవను పలువురు అభినందించారు.వర్షాకాలంలో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా రోడ్డుపై ఉన్న పెద్ద గుంతలను వెంటనే పూడ్చాలి.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.రహదారికి ఇరువైపులా వర్షపు నీరు సఫీగా వెళ్లేలా సౌకర్యం కల్పించాలి.అని గ్రామ ప్రజలు డిమాడ్ చేస్తున్నారు

## ధిక్కార ధీశాలి దాశరథి



**ఖమ్మం, నేటి శుభోదయ :**
తన అభ్యుదయ రచనల ద్వారా ప్రాంతీయ అస్తిత్వాన్ని ప్రకటించి, నిజాం నిరంకుశ పాలననువ్యతిరేకించిన ధిక్కార ధీశాలి దాశరథి కృష్ణమాచార్య తెలంగాణ సామాజిక సాహిత్య చరిత్ర లో నిలిచారని ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అభివర్ణించారు.బుధవారం దాశరథి 101 వజయంతి సందర్భంగా తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం జయంతి నివాళులు అర్పించారు నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ప్రకటించిన మహాభ్యుదయకవి దాశరథి ఖమ్మం లో చదువు కోవడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డా.పి.రవికుమార్, అధ్యాపకులు డా.జె.అనురాధ, కోటమ్మ,డా.ఐ.కిరణ్ కుమార్, డా.కె.కార్తీక్, డా.ఎం.వి.రమణ వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ ) లో అర్హత ఉన్న ప్రతి ఓటరు నమోదయ్యేలా చర్యలు

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**




**ఖమ్మం, నేటి శుభోదయ :**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరు డ్రాఫ్ట్ రోల్ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో భాగంగా బీఎల్వోలు ఆగస్టు, 3 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 3 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేసి, ఆగస్టు 10 న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామనీ తెలిపారు. ఆగస్టు 10 నుండి సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి అక్టోబర్ 12 న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.జిల్లాలో మొత్తం 1,460 పోలింగ్ స్టేషన్లు, 12,43,781 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 10,15,693 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. ఇది 81.66 శాతం పురోగతికి సమానమని, ఇంకా 2,28,088 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సక్రమంగా జరగని వారి వివరాలపై ఎన్నికల అధికారులు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీచేస్తారని తెలిపారు. నోటీసులకు నిర్దేశిత సమయంలో స్పందించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో చేర్చుతామని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో 12 రకాల ధ్రువీకరణ పత్రాలను ఆధారాలుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన పత్రాల కోసం ప్రజలు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంబంధిత శాఖల ద్వారా వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి కావాలంటే ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. బీఎల్వోలు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజల నుంచి తిరిగి సేకరించేందుకు సహకరించాలని, ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.వీలైనంత ఎక్కువ మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యేలా అందరూ కృషి చేయాలని, తక్కువ సంఖ్యలో మాత్రమే మ్యాపింగ్ కాని ఓటర్లు మిగిలితే వారికి అవసరమైన పత్రాలు సేకరించి తుది జాబితాలో చేర్చడం సులభమవుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసి సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు మంకెన రమేష్, కె. వెంకట్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి నెల్లూరి వీరబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్ట్ ప్రజాస్వామ్య హక్కులపై దాడి

**: ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య బిజెపిపై విమర్శ**





**వరంగల్ , నేటి శుభోదయ :**
నీట్ పేపర్ లీకేజీ అంశంపై నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా, ప్రధానమంత్రి నివాసానికి ర్యాలీగా వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. కేంద్రమంత్రి రాజీనామా డిమాండ్‌తో జరిగిన ఈ ఆందోళనను కాంగ్రెస్ పార్టీ "హేయమైన చర్య"గా తీవ్రంగా ఖండించింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు. వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ (డిసిసి) అధ్యక్షులు మహమ్మద్ అయ్యుబ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మద్దతు ఇవ్వగా ఢిల్లీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. అందుకు భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోచమ్మ మైదాన్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించడానికి మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య విచ్చేసి మాట్లాడుతూ..నీట్ పేపర్ లీక్ వివాదంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.ఇందులో భాగంగా ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు లాఠీఛార్జ్‌ను నిరసిస్తూ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, తదితరులు ప్రధాని నివాసానికి చేరుకుని రోడ్డుపై బైఠాయించి దాదాపు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు.నిరసనకారులు ప్రదేశం ఖాళీ చేయడానికి నిరాకరించడంతో, పోలీసులు రాహుల్ గాంధీతో పాటు ఎంపీలు, ఇతర పార్టీ నేతలను అదుపులోకి తీసుకుని బలవంతంగా బస్సులో తరలించారు.ఈ అరెస్ట్‌పై కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తున్న నేతలపై దమనకాండకు దిగుతున్నారని ఎమ్మెల్సీ సారయ్య తీవ్రంగా ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు 20వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీమన్,యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్,తత్తర లక్ష్మణ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటాల రాజు,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వీరగోని స్వప్న, సీనియర్ నాయకులు వీరగొని మురళి గౌడ్,21వ డివిజన్ అధ్యక్షులు కొమ్మల సందీప్, మంద సన్నీ, ఇనుగాల బాబు, సోషల్ మీడియా ఇంచార్జి సోమలక్ష్మి ,జన్ను రవి వెల్దండి లక్ష్మణ మార్త ఆంజనేయులు,పెండ్యాల కొమరయ్య,జన్ను రవి జన్నువేణు,సింగారపు చిరంజీవి,తోట బాలరాజు,బూర నటరాజ్, డివిజన్ అధ్యక్షులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

## బోనకల్‌లో బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో సమీక్ష సమావేశం



**బోనకల్, నేటి శుభోదయ :**
బోనకల్ గ్రామంలోని పీఎస్ నంబర్లు 113, 114, 115 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించేలా బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని, రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, గ్రామ పాలన అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు. సమావేశంలో ఓటరు జాబితా సవరణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి, పాల్గొన్న వారి సందేహాలను డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్ నివృత్తి చేశారు.

## మంథనిలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాకు ప్రజాసంఘాల డిమాండ్




**మంథని, నేటి శుభోదయ :**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ మంథని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుత నిరసనలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ ఘటన, విద్యార్థుల ఆత్మహత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్‌తో పాటు అఖిల్, మహేందర్, రణధీర్, మనోజ్, సాయి కిరణ్, రామ్ చరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశత్వంపై ధిక్కార స్వరం దాశరథి

**: ప్రముఖ ఆచార్యులు, పద్యకవి డా.జి. గిరిజామనోహర్ బాబు**

**ఉప్పల్, నేటి శుభోదయ :**
హైదరాబాద్ ఉప్పల్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించారు. తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేసిన ఈ కార్యక్రమానికి ఆచార్యులు, పద్యకవి, వ్యాఖ్యాత డా.గిరిజా మనోహర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మహాకవి దాశరథి సాహిత్య జీవితం అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా.గిరిజా మనోహర్ బాబు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమానికి దాశరథి ఒక ప్రముఖ స్వరంగా కీర్తి గడించారనీ, నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ప్రసిద్ధంగా ప్రకటించి, నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి తన కవిత్వాన్ని శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించినట్లు పేర్కొన్నారు. నిజాం నిరంకుశత్వంపై ధిక్కార స్వరం దాశరథి అనీ, తన పదునైన రచనలతో ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చి సాహితీరంగంలో చెరగని ముద్రవేసిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అన్నారు. పీడిత ప్రజల పక్షాన నిలిచి



తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిగా దాశరథి నిలిచారని తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గత నాణ్యతా ప్రమాణాల సమన్వయ కర్త, వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యనారాయణ, విద్యా విషయ సమన్వయ కర్త కె.గీత, డా.ఎన్.రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్ యమునారాణి, పి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధి పనులను నిరంతరం ఫాలో అప్ చేయాలి

## : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, నేటి శుభోదయ :** పోడు పట్టాలపై విచారణ కమీషన్ ద్వారా క్షేత్ర స్థాయి విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచించారు.జిల్లాలో అటవీ హక్కుల (ఆర్ఓఎఫ్ఆర్ ) పట్టాలు, పాలేరు సరస్సు అభివృద్ధి, వైరా రిజర్వాయర్ బండ్ అభివృద్ధి, పర్యాటక ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ భద్రాచలం పిఓ రాహుల్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ భూములపై ఎలాంటి కొత్త ఆక్రమణలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అటవీ హక్కుల చట్టం (ఆర్ఓఎఫ్ఆర్ యాక్ట్ ) ను పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హత లేని ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను రద్దు చేసే ప్రక్రియలో తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను అనుసరించాలని స్పష్టం చేశారు. పట్టాలు మంజూరు చేసే సమయంలో అనుసరించిన ప్రతి దశను రద్దు ప్రక్రియలో కూడా పాటించాలని, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలలో ప్రాథమికంగా అర్హత లేని పట్టాలున్న గ్రామాల్లో వెంటనే గ్రామ స్థాయిలో విచారణ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామపంచాయతీ ప్రతినిధులు, స్థానిక గ్రామ/అటవీ హక్కు దారుల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని సూచించారు.విచారణలో ప్రధానంగా మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు జారీ కావడం, ఒకే అటవీ భూమికి పలువురి పేర్లపై పట్టాలు జారీ కావడం, అసలు పట్టాదారు భూమిలో లేకపోయినా అతని పేరుతో పట్టా కొనసాగడం వంటి అంశాలపై గ్రామస్థాయిలో సమగ్ర విచారణ పూర్తి చేసి వచ్చే శుక్రవారం నాటికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.--- పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి జిల్లాకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి పర్యాటక అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వానికి లేఖలు రాయడం మాత్రమే కాకుండా సంబంధిత శాఖలతో నిరంతరం టెలిఫోన్ ద్వారా ఫాలో అప్ చేస్తూ అన్ని అనుమతులు, పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పర్యాటక శాఖ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ప్రతి పనిని నిర్దేశిత గడువుల్లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.--- శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యేల సూచనల మేరకు పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ పనికైనా అదనపు భూమి అవసరమైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.నీటిపారుదల శాఖ పరిధిలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటే శాఖల మధ్య సమన్వయంతో ఆ భూమిని పర్యాటక శాఖకు బదిలీ చేసే చర్యలు చేపట్టాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఒక్క అభివృద్ధి పని కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. శాఖల మధ్య ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. --- బోనకల్, చింతకాని, ముత్తారం పనులను వేగవంతం చేయాలిబోనకల్ మండలంలోని పర్యాటక ప్రాజెక్టుకు స్థల సమస్య ఉన్నందున వెంటనే ప్రత్యామ్నాయ స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. చింతకాని, ముత్తారం సరస్సుల వద్ద పర్యాటక సౌకర్యాల అభివృద్ధికి అవసరమైన ఎన్‌వోసీలను నీటి పారుదల శాఖ త్వరితగతిన జారీ చేయాలని ఆదేశించారు.పర్యాటక అభివృద్ధి పనుల వల్ల సరస్సుల పూర్తి నీటిమట్టం (ఎఫ్ టిఎల్ ), ఆయకట్టు, బండ్ భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాంకేతికంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. పర్యాటక మౌళిక సదుపాయాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించి పనులు చేపట్టాలని సూచించారు.--- నాణ్యత ప్రమాణాలలో రాజీ పడొద్దుకొన్ని పర్యాటక అభివృద్ధి పనులను ఇతర ఇంజినీరింగ్ శాఖల ద్వారా అమలు చేయాల్సి ఉంటుందని, ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే కాంట్రాక్టర్లతో ఒప్పందాలు కుదుర్చుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు. టెండర్లు, ఒప్పందాలు పర్యాటక శాఖ ద్వారా నిర్వహించినప్పటికీ పనుల అమలు, వర్క్స్ రికార్డింగ్, నాణ్యత తనిఖీలు, ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం బిల్లుల నమోదు వంటి బాధ్యతలను సంబంధిత ఇంజినీరింగ్ శాఖలు నిర్వహించి పర్యాటక శాఖకు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.--- పాలేరు, వైరా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిపాలేరు సరస్సు అభివృద్ధి పనులకు సంబంధించి సవరించిన అంచనాలు ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు వివరించారు. వచ్చే వారం ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని, అప్పటిలోగా డిజైన్లు, కన్సల్టెన్సీ అంశాలు, పెండింగ్ సాంకేతిక సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు, సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకొని వైరా రిజర్వాయర్ బండ్ వెంట చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలు, సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో సాంకేతిక అంశాలను పరిశీలించి సాధ్యమైన అభివృద్ధి పనులను గుర్తించి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్‌డీసీ సదానందం, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, తహసీల్దార్లు, ఎంపిడివోలు, అటవీ, రెవెన్యూ, నీటి పారుదల, పర్యాటక శాఖల, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదని ప్రకాష్ నగర్ కాలనీవాసులు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫిర్యాదు



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** శంషాబాద్ పట్టణం లోని ప్రకాష్ నగర్ కాలనీ మధ్యలో మహమ్మద్ షరీఫ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదని జిల్లా కలెక్టర్.నారాయణరెడ్డికి ఆ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు నర్ర పాండు నర్రగిరి మాట్లాడుతూ..ప్రకాష్ నగర్ కాలనీలో ఎక్కువ మంది హిందువులు నివాసం ఉంటున్నారు అలాంటి కాలనీ దగ్గరలో మసీదును నిర్మించడం వల్ల రెండు మతాల మధ్య గొడవలు జరిగే అవకాశాలు ఉన్నందువల్ల తక్షణమే మసీదు నిర్మాణాన్ని ఆపేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.ఇప్పటికే అనేక సందర్భాలలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోకపోవడం వల్ల కలెక్టర్ నారాయణ రెడ్డిను కలిసి సమస్యను వివరించినట్లు నర్రగిరి తదితరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్ర శ్రీను వాసులు,నర్ర రామారావు,మక్కల చంద్రశేఖర్,మక్కల ప్రేమ్ కుమార్,మక్కల రాజు,మక్కల జలంధర్ తదిరదులు పాల్గొన్నారు.

# మధిర రైల్వే స్టేషన్ ను సందర్శించిన డిఆర్ఎం



**మధిర, నేటి శుభోదయ :** మధిర రైల్వే స్టేషన్లు విజయవాడ డివిజన్ డీఆర్ఎం మోహిత్ సోనిక్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. రైల్వే స్టేషన్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. చేయాలనిమధిర రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ మంజూరు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు విజయవాడ డివిజన్ డీఆర్ఎం మోహిత్ సోనిక్య కువినతిపత్రం సమర్పించారు. అన్ని ప్లాట్‌ఫారమ్‌లపై శుద్ధి చేసిన తాగునీటి సౌకర్యం, ఎలక్ట్రానిక్ కోచ్ ఇండికేటర్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు, కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే గౌతమి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, సింహపురి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌తో పాటు ఇతర ప్రధాన రైళ్లకు మధిరలో హాల్ట్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శి పడకంటి మురళి, మందా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అభివృద్ధి పేరుతో అవినీతి ..?

**మధిర, నేటి శుభోదయ :**

మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరుగుతుందని స్థానిక ప్రజలు, ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. మధిర పట్టణంలో కోట్ల రూపాయల ప్రజాధనంతో అండర్ డ్రైనేజ్, వైరా నది రిటైనింగ్ వాల్, వంగవీడు ప్రాజెక్టు, బస్ స్టాండ్ ఆధునికీకరణ, అండర్‌గ్రౌండ్ కేబుల్ తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఈ పనులపై అనేక సందేహాలు నెలకొన్నాయని ప్రజలు, ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు.అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ ప్రజల పన్నుల డబ్బుతో జరుగుతున్న ప్రతి పనిలో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. ఇప్పటి వరకు సంబంధిత డీఈ, ఏఈ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఇతర బాధ్యత గల అధికారులు మీడియా సమావేశం నిర్వహించి అధికారిక వివరాలు వెల్లడించకపోవడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.అండర్ డ్రైనేజ్ ప్రాజెక్టు మొత్తం వ్యయం ఎంత, వైరా నది రిటైనింగ్ వాల్ అంచనా వ్యయం ఎంత,వంగవీడు ప్రాజెక్టు విలువ ఎంత,బస్ స్టాండ్ అభివృద్ధి పనుల ఖర్చు ఎంత,అండర్‌గ్రౌండ్ కేబుల్ పనుల వ్యయం ఎంత?ఈ పనులకు టెండర్లు ఎవరికి కేటాయించారు,ఇప్పటి వరకు ఎంత మొత్తం బిల్లులు విడుదల చేశారు, పనుల నాణ్యతను పర్యవేక్షిస్తున్న అధికారులు ఎవరు,మధిర ఏటిలో అసలు బాధ్యులు ఎవరు,మధిర ఏటిలో జరుగుతున్న తవ్వకాలపై బీఆర్ఎస్ నాయకులు స్థల పరిశీలనకు వెళ్లినప్పుడు అక్కడ పనిచేస్తున్న వారిని వివరాలు అడిగితే స్పష్టమైన అధికారిక సమాధానం లభించలేదని తెలిపారు. ప్రజల డబ్బుతో జరిగే పనుల్లో బాధ్యత వహిస్తున్న వ్యక్తుల వివరాలు కూడా తెలియని పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు.మధిర ఏటిలో జరుగుతున్న తవ్వకాల వల్ల రైల్వే బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యు బి) భద్రతపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సాంకేతిక పరిశీలన నిర్వహించి నివేదిక విడుదల చేయాలని కోరారు.ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన సంబంధిత శాఖల అధికారులు అత్యవసరంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్ని వివరాలను అధికారికంగా వెల్లడించాలని బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి మధిరలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎటువంటి అవినీతికి తావు లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని స్థానిక ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

# విద్యార్థులపై లాఠీ చార్జి దురదృష్టకరం :ఆర్ జే సీ కృష్ణ

**ఖమ్మం, నేటి శుభోదయ :**
తనీట్ పేపర్ లీకేజీ కి నిరసనగా న్యూఢిల్లీ లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జి దురదృష్ట కరమని బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థులు తమ సమస్యలను ప్రశాంతంగా తెలియజేసుకొనే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు.లాఠీ చార్జి చేయడం, టియర్ గ్యాస్ వంటివి ప్రయోగించడం వంటి చర్యలు సరికాదని అన్నారు .చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందజేయాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించాలని కోరారు.దేశానికి యువత ఎంతో అవసరం అని అలాంటి వారిపై అమానుషం గా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని అన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**ముత్తారం, నేటి శుభోదయ :** ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రం తిరుపతి తండ్రి ఎర్రం బుచ్చయ్య ఇటీవల మృతి చెందగా, బుధవారం మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మదు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బుచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,మాజీ



సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, వెంకట్ రెడ్డి,మండల నాయకులు పాల్గొన్నారు.

# పైపులైన్ పగిలిన పట్టించుకోరా...?

**ఖమ్మం అర్బన్, నేటి శుభోదయ :**





మిషన్ భగీరథ పైపులు పగిలి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆరోపించారు. సిపిఐ బృందం బుధవారం కొత్తగూడెం అల్లిపురం రోడ్డులోని కొత్తగూడెం ప్రధాన సెంటర్లో పైపులైన్ పగిలిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ రామాలయం ప్రాంతంలో కొత్తగూడెంకు తాగునీటిని అందించే మిషన్ భగీరథ పైపులైన్ పగిలి ఆరు నెలలు అవుతుందని నిత్యం ఈ రహదారి –వెంట అధికారులు, మున్సిపల్ సిబ్బంది ప్రయాణిస్తున్న ఆ వైపు చూడటం లేదని తెలిపారు. పైపులైన్ లీకై రోడ్లపై మురుగు నీరు –నిల్వ ఉంటుందని ఆ మురుగు నీటిలో పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. పైపులైన్ నీరు కూడా కలుషితం –తవుతుందని తెలిపారు. ఆ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొత్తగూడెం అల్లిపురం రహదారి విస్తీర్ణంలో భాగంగా రోడ్డు అసంపూర్తిగా వదిలేసి మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేశారని దీనితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అసంపూర్తిగా రహదారులను నిర్మించడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.కనీసం హెచ్చరిక బోర్డ్ లు కూడ ఏర్పాటు చేయలేదన్నారు.అధికారులు, మున్సిపల్ సిబ్బంది తక్షణమే పైపులైన్కు మరమ్మతులు చేపట్టాలని, రోడ్డు –విస్తరణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుడిగ ఉపేందర్, మహేష్, దుగ్యాల రాజు, చింతకాయల నవీన్, ఎస్ కె సైదులు, నాగరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల కదలికల పై నిఘా ఉండాలి
## : ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాచలం, నేటి శుభోదయ :**



రౌడీ షీటర్ల కదలికల పై నిరంతరం నిఘా ఉండాలనీ ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. బుదవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఎస్పీ వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, కార్యాలయ నిర్వహణ, రికార్డులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులు తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తుల పురోగతి, నేరాల నియంత్రణ చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రాపర్టీ కేసుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించి, దొంగిలించబడిన ఆస్తులను త్వరితగతిన స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించేలా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్‌లో నమోదయ్యే కేసులు, దర్యాప్తు పురోగతి, ఇతర వివరాలను సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, మట్కా, జూదం, కోడి పందాలు, పేకాట, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడితో బాధ్యతగా వ్యవహరించి త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, ఎస్బీ–2 ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐ లు శ్యాంప్రసాద్, జగన్మోహన్ చారి పాల్గొన్నారు.

# ఎలినో ప్రభావం వర్షాభావ పరిస్థితులపై సమీక్షప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి


**షాద్ నగర్, నేటి శుభోదయ :**



ఎల్నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీహెచ్.అరుంధతి సూచించారు బుధవారం మధ్యాహ్నం మండల పరిషత్ కొత్తూరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎలినో ప్రభావం–వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడం తెలంగాణ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక' అంశాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్రామ స్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే వ్యవసాయ పొలాల వద్ద పంట కుంటలు చెరువుల పరిసరాల్లో ఊట కుంటలు నిర్మించడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించి ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు సూచించారు సమావేశంలో మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల-సిద్దేశ్వరం ఐకానిక్ వంతెన నిర్మాణంపై ఢిల్లీలో సంబంధిత అధికారులను కలిసిన బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు గారు

**వనపర్తి , నేటి శుభోదయ :**



సోమశిల సిద్దేశ్వరం ఐకానిక్ వంతెన నిర్మాణం విషయంలో జరుగుతున్న జాప్యంపై ఢిల్లీలోని ట్రాన్స్ పోర్ట్ భవన్ లో సంబంధిత శాఖ ADG సంజీవ్ కుమార్ గారిని,SE పురేన్ సింగ్ గారిని వంతెన నిర్మాణానికి ఉన్న అడ్డంకులు,సమస్యలపై చర్చించారు బీజేపీ నేత ఎల్లేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో వైల్డ్ లైఫ్ నుంచి అనుమతులు పెండింగ్ లో ఉన్నాయని తెలియజేసిన అధికారులు వెంటనే సంబంధిత మంత్రివర్యుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి DO లెటర్ పెట్టించడం జరిగింది ఈనెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి వైల్డ్ లైఫ్ అనుమతులు వస్తే వెంటనే పనులు ప్రారంభమవుతాయని తెలియజేశారు ఎల్లేని సుధాకర్ రావు గారు._భారతీయ జనతా పార్టీ – కొల్లాపూర్ నియోజకవర్గం

# ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యత కు ప్రాధాన్యం ఇవ్వాలి



**భద్రాచలం, నేటి శుభోదయ :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత కు ప్రాధాన్యం ఇవ్వాలనీ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు సూచించారు. ఆయన బుధవారం దేవస్థానం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్‌కు పలు సూచనలు, సలహాలు అందిస్తూ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ , దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దామోదర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, మామిడి పుల్లారావు, నాగేశ్వరరావు, రాయల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, శ్యామ్ పాల్గొన్నారు.

# దాశరథి కి ఘన నివాళి





**ఖమ్మం, నేటి శుభోదయ :**

బుధవారం దాశరథి కృష్ణ మాచార్యులు జయంతి సందర్భంగా ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్ లో ట్యాంక్ బండ్ మీద ఉన్న మహా కవి దాశరథి కి తెలంగాణ విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో దాశరథి కృష్ణ మాచార్యులు విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కవి, రచయిత మిమిక్రీ కళా కారుడు కొత్తపల్లి కృష్ణారావు " దాశరథి ఓ కవితాక్షర రుద్రవీణ" అంటూ కవితా గానం చేశారు.విద్యా వంతుల వేదిక అధ్యక్షుడు ములక సురేశ్, బుక్కా సత్యనారాయణ, ఊటుకూరు పురుషోత్తమ రావు తమ ఉపన్యాసం లో దాశరథి చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు.కవి, గాయకుడు నల్లా కృష్ణ తన గానంతో అలరించారు.డాక్టర్ సిహెచ్ ఆంజనేయులు, నారపరాజు దశరథ్, సంగమేశ్వర రావు, గరిడేపల్లి శోభనాద్రి, మందుల వీరభద్రం, పొత్తూరి సీతారామారావు తదితర కవులు దాశరథి కృష్ణ మాచార్యులు సాహితీ సేవలను కొనియాడారు.

# త్రివేణిలో జాతీయ పతాక దినోత్సవం






**ఖమ్మం, నేటి శుభోదయ :**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జాతీయ పతాక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ ఐక్యత, జాతీయ పతాకం పట్ల గౌరవ భావాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు భారత జాతీయ పతాకాలను చేతబూని దేశభక్తి గీతాలాపనతో పాటు జాతీయ జెండా ప్రాముఖ్యత, త్రివర్ణ పతాకంలోని మూడు రంగుల విశిష్టత, అశోక చక్రం సందేశం గురించి వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి ప్రసంగాలు, ప్రతిజ్ఞ, జాతీయ గీతాలాపన ద్వారా దేశంపై తమ ప్రేమను చాటారు. భారత జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, జాతీయ పతాకం మన ఐక్యత, సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరసత్వాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇన్‌చార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.

# ఆరోగ్యం మహాభాగ్యం - ప్రభుత్వ వైద్యమే ప్రజలకు మహా వరం

## తక్షణ స్పందన - ఒక కుటుంబానికి అండగా నిలిచిన

**వనపర్తి, నేటి శుభోదయ :**
వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలం, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన మేకల జ్యోతి భర్త వసంత్ కుమార్ తీవ్రమైన కిడ్నీ సంబంధిత వ్యాధితో చాలా కాలంగా బాధపడుతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి చికిత్సకు అనుకూలంగా లేక తీవ్ర ఆందోళనలో ఉన్న సమయంలో మేకల జ్యోతి భర్త వసంత కుమార్ కుటుంబ సభ్యులు చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు గ్రామానికి చెందిన బెక్కెం వేణుగోపాల్ రెడ్డిని సంప్రదించారు. తక్షణమే స్పందించి సమాచారం అందుకున్న వెంటనే బెక్కెం వేణుగోపాల్ రెడ్డి నిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతితో నేరుగా మాట్లాడి రోగికి అత్యవసర వైద్య చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. కేవలం సిఫారసుతో ఆగిపోకుండా, చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయంపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3 లక్షల (ఎల్ ఓ సి) మంజూరు కు కిడ్నీ వ్యాధి చికిత్స అత్యంత ఖర్చుతో కూడుకున్నదని గుర్తించిన బెక్కెం వేణుగోపాల్ రెడ్డి వెంటనే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి సంప్రదించారు. వారి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ.3 లక్షల ఎల్ ఓ సి, మంజూరై, రోగికి చికిత్సకు మార్గం సుగమమైంది.ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఒక నిరాశలో ఉన్న కుటుంబానికి కొత్త ఆశను, కొత్త జీవితాన్ని అందించిన మానవతా స్పందన. మేకల జ్యోతి భర్త వసంత కుమార్ వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యలపై ప్రజా అవసరాలపై ఆపద్బాంధవుడుగా నిలుస్తున్న బెక్కెం వేణుగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా ఎవరి సమస్యనైనా తన సమస్యగా భావించి తన భుజస్కందాలపై వేసుకొని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం కృషి చేస్తూ వారి సమస్యలను నెరవేరుస్తున్న ప్రజా




నాయకుడు మన బెక్కెం వేణుగోపాల్ రెడ్డికి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వారి అవసరాలను నెరవేరుస్తూ వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల్లో మనలను పొందుతున్న బెక్కెం వేణుగోపాల్ రెడ్డి, కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం.. గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలి

## -వైద్యాధికారి జవహర్ లాల్



**వికారాబాద్, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కంటి వైద్యాధికారి జవహర్ లాల్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్నచిన్న కంటి సమస్యల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అధికంగా ఖర్చు చేయకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కంటి చూపు మందగించడం, కంటి నొప్పి, నీరు కారడం, మసకగా కనిపించడం వంటి సమస్యలతో బాధపడుతున్న వారు వైద్య శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవడం ద్వారా కంటి సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందవచ్చని తెలిపారు. మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వైద్య సిబ్బంది కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదు

## -షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

**షాద్నగర్, నేటి శుభోదయ :**
ఢిల్లీలో నీట్ పరీక్ష వివాదం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీఛార్జికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు నిర్వహించిన ధర్నాలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొని మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నీట్ పరీక్షలో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడి పరీక్షలు రాస్తున్నారని, అలాంటి పరీక్షల్లో అక్రమాలు చోటుచేసుకుంటే వారి జీవితాలు తీవ్రంగా ప్రభావితమవుతాయని అన్నారు. విద్యార్థులు తమ న్యాయమైన సమస్యలపై ప్రశాంతంగా నిరసన వ్యక్తం చేస్తే వారిపై లాఠీఛార్జ్ చేయడం, పోలీసుల బలప్రయోగానికి పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వీర్లపల్లి శంకర్ అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై అణచివేత చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.ప్రశ్నపత్రాల లీకేజీ, పరీక్షల నిర్వహణలో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి




బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాయడానికి ఎవరూ ప్రయత్నించకూడదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు, పరీక్షా వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.నీట్ పరీక్షపై విద్యార్థుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు, ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. దేశ యువతకు అండగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, విద్యార్థుల హక్కుల కోసం అవసరమైతే మరిన్ని ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆయన తెలిపారు.

# గోశాలలో గోమాతల మరణ ఘోష

## -చౌడమ్మా గుట్ట ఆంజనేయస్వామి దేవాలయ గోశాలలో ఘోరం

**షాద్నగర్, నేటి శుభోదయ :**
ప్రపంచంలో మరే జంతువుకూ లేని చాలా ప్రత్యేకతలు గోవుకుంది.అందుకే హిందువులు తమ తల్లి తర్వాత తల్లి స్థానాన్ని ఇచ్చి " గోమాత " అని గౌరవంగా పిలుస్తూ పూజిస్తారు.. గోమాత అంటే భారతదేశంలోని ఎంత గౌరవం దక్కుతుందో వేరేగా చెప్పనక్కర్లేదు.. అలాంటి గోమాతలకు దక్కిన గోస మరణ ఘోష చూస్తే నిర్వాహకుల తీరుకు అద్దం పడుతుంది. రెండు ఆవులు చనిపోయినా నిర్వాహకులు అటువైపు కన్నీటి కూడా చూడలేదు. రెండు గోమాతల కళేబరాల అక్కడే పడి ఉన్నప్పటికీ పక్కనే మరికొన్ని ఆవులు గడ్డిమేస్తున్నాయి. పాపం నోరులేని జంతువుల అరణ్య రోదన లాగే మిగిలింది. ఆ ఆంజనేయస్వామి సాక్షిగా గోమాతల మృతి ఘోష పై ఓ భక్తుడు ఆవేదన వ్యక్తం చేస్తూ మీడియాకు సమాచారం అందించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ గోశాలలో ఘోరం జరిగింది. రెండు పశువుల కళేబరాలు గోశాలలో గడ్డి కింద ఉన్నాయి. అవి ఎప్పుడు మరణించాయో కూడా తెలియదు నిర్వాహకులు అటువైపు కన్నీటి కూడా చూడనట్టు ఉన్నారు. ఓ భక్తుడు స్వామివారిని దర్శించి గోమాతల వద్దకు ప్రసాదం పెట్టడానికి వెళ్లి ఈ ఘోరం కళ్ళారా చూసి సదరు దృశ్యాలను హలో షాద్ నగర్ మీడియాకు పంపించారు. నిర్వాహకుల పనితీరును ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు గోదానం చేసిన లేక ఎవరైనా రైతులు గోమాతలను పోషించుకోలేక వాటిని అమ్మలేక పోతే వాటిని తెచ్చి ఇలా దేవాలయాల్లో గోశాలలో అప్పజెప్తారు. లేదా గుడ్డు మాంసం కోసం తరలిస్తుంటే వాటిని పట్టుకొని కూడా భక్తులు ఇక్కడ పెడతారు. అలాంటి పశువుల పాలనా పాలన చూసుకోవాల్సిన నిర్వాహకులు అటువైపు గడివేసి కన్నెత్తి కూడా చూడకుండా ఉంటే వాటి పరిస్థితి మృతి ఘోష ఎవరికి వినిపిస్తుంది ఎవరికి కనిపిస్తుంది. సాక్షాత్తు నిర్వాహకులే ఈ సమాధానం చెప్పాలి. గోశాల నిర్వహణకు ఎంతోమంది భక్తులు చందాలు విరాళాలు ఇస్తుంటారు మరి కొంతమంది గడ్డిని కూడా వాటికి సమకూర్చుతూ ఉంటారు. అయితే అక్కడ కేవలం నిర్వహణ మాత్రమే చూసుకోవాలి. ఇలా అతిగా తీలేని నిర్వహణ పెట్టుకొని పశువులు మరణిస్తుంటే ఏం చేస్తున్నారో వారికే తెలియాలి. నీ విచక్షణ...నీ చదువు... నీ సంస్కారం... నీ విజ్ఞత... నిజాన్ని నిజాయితీగా స్వీకరించే వ్యక్తిత్వం నీలో ఉంటే... గోమాత బాగోగులు చూసుకోరా..? హిందూ ధార్మిక సంఘాలు ఇలాంటి అన్యాయాలపై గోరాలపై స్పందించాలి నిర్వాహకుల తీరును ప్రశ్నించాలి ఇలాంటివి మళ్లీ జరగకుండా చూడాలి..

# విద్యార్థులను మభ్యపెడుతున్న లెక్చరర్స్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఢడిగ్రీ కళాశాలలో దోస్త్ చివరి ఫేస్ లో స్వచ్ఛందంగా మంచి కళాశాల అని ఎంచుకొని దానితోపాటు కోర్సులు కూడా నిర్ణయించుకొని వస్తే అక్కడ లెక్చరర్ కొందరు విద్యార్థులు చేరే కోర్సులు కాక ఆ లెక్చరకు సంబంధించిన కోర్సుల్లో జాయిన్ చేసే పరిస్థితి ఏర్పడుతుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మంచి కోర్సులో వద్దామని వస్తే వాళ్ల టార్గెట్ల కోసం వాళ్ళ సబ్జెక్టులలో చేర్పించేందుకు ఉత్సాహపడుతున్నారు. కళాశాలలో చేరే విద్యార్థులను మభ్యపెడుతున్నారు. దీనిపట్ల కొందరు విద్యార్థులు తీవ్ర అరోపణలు చేస్తున్నారు. ఇలా చేర్పిస్తే రానున్న కాలంలో నా కళాశాలకు వేరే వారి సంఖ్య ఎక్కువ గా ఉండే ప్రమాదం ఉంటుందని కొందరు ఆరోపిస్తున్నారు. ఏ విద్యార్థి అయితే తాను చేరే కోర్సులో జాయిన్ అయ్యేవిధంగా చూడాలి తప్ప. లెక్చరర్ల సోలాభం కోసం విద్యార్థులను బలి చేయకూడదని ఆరోపిస్తున్నారు. కళాశాలలో లెక్చరర్ల మధ్య నెలకొన్న పోటీ తత్వం కూడా ప్రధాన కారణం అని నేటి శుభోదయం కు విన్నవించుకున్నారు.

# విద్యుత్ రంగంలో మౌలిక వసతుల విస్తరణకు శ్రీకారం చుట్టిన భట్టి విక్రమార్క

## -పలుప్రారంభోత్సవాలు,శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు,ఎమ్మెల్యేలు

**వరంగల్, నేటి శుభోదయ :**
తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతులను విస్తరిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. హనుమకొండలో రూ.56 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ సంక్షేమ,మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్.నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి నక్కలగుట్టలోని టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి కాలనీ, ఆర్ అండ్ బీ క్వార్టర్స్, విద్యుత్ నగర్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలు, హనుమకొండ నూతన సర్కిల్ కార్యాలయ భవనం, టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఐదో అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ ఉపకేంద్రాన్ని, కార్పొరేట్ కార్యాలయంలో అత్యాధునిక సమావేశ మందిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణను విద్యుత్ రంగంలో దేశానికి ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను ఆధునిక పరుస్తూ ప్రజలకు నిరంతరాయంగా"నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. పరిశ్రమలు, వాణిజ్య రంగం, గృహ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం టీజీఎన్‌పీడీస ◌ీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి విద్యుత్ సరఫరా, సబ్‌స్టేషన్ల నిర్మాణం, మౌలిక వసతుల విస్తరణ, వినియోగదారుల సేవల మెరుగుదల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడంతో పాటు విద్యుత్ రంగాన్ని మరింత ఆధునికీకరించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, జిల్లా అటవీ అధికారి నిఖిల, టీజీఎనప ◌ీడీసీఎల్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు."



# ఎన్ ఐఆర్ డిపి ఆర్ ను అవార్డింగ్ బాడీగా గుర్తించిన ఎన్సివిఈటి.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :**
జాతీయ నైపుణ్య అభివృద్ధి,వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్(ఎన్ సివిఈటి) హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్ డిపిఆర్) ను 'అవార్డింగ్ బాడీ'(ద్వంద్వ గుర్తింపు)గా అధికారికంగా గుర్తించింది.ఈ మేరకు జూలై 21న ఢిల్లీలో ఒక ఒప్పందం పై సంతకం చేశాయి.గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖల కోసం వృత్తి,నైపుణ్య కోర్సుల విభాగాలలో ఎన్సివిఈటి ఆమోదిత కోర్సులను ప్రారంభించాలని ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ ప్రణాళిక చేసింది.నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి,ఎన్ సి విఈటి కార్యనిర్వాహక సభ్యులు నిరంజన్ కుమార్ సుదాన్సు అధ్యక్షతన ఈ ఒప్పంద సంతకాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ఎన్సివిఈటి గుర్తింపు విభాగం డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ విక్రమ్ సింగ్ భాటి,పర్యవేక్షణ విభాగం డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ సౌరబ్ ఎస్.బిష్ట్,దూరవిద్య కేంద్రం ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిష్ సత్య పాలన్,రిసోర్సెస్ శిక్షణ అభివృద్ధి విభాగం డైరెక్టర్ డాక్టర్ సంధ్యా గోపకుమారన్ హాజరయ్యారు.

## రాంచందర్ రావు అరెస్టును ఖండించిన బీజేపీ నేత

### -బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్




**కేశంపేట, నేటి శుభోదయ :**
బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అరెస్టును బీజేపీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు కంచుకోట మహేష్ తీవ్రంగా ఖండించారు. శాంతియుత నిరసన చేపట్టిన ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును అణచివేయడం సరికాదని, పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం ఆందోళనకరమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమై ప్రజల దృష్టి మళ్లించేందుకే బీజేపీపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రతిపక్షాలపై ఒత్తిడి తీసుకురావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇప్పటికే ప్రకటించినప్పటికీ, కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం పార్లమెంట్‌ను స్తంభింపజేస్తోందని విమర్శించారు. అరెస్టులు, అక్రమ కేసులు, బెదిరింపులతో బీజేపీని భయపెట్టడం సాధ్యం కాదని, ప్రజా సమస్యలపై పార్టీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్. రాంచందర్ రావుతో పాటు అరెస్టు చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను భేషరతుగా వెంటనే విడుదల చేయాలని కంచుకోట మహేష్ డిమాండ్ చేశారు.


## కేజీబీవీ యు ఆర్ ఎస్ సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి





**ఖమ్మం , నేటి శుభోదయ :**
టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఖమ్మం అర్బన్ మండలం వెలుగు మెట్ల కేజీబీవీ, యు ఆర్ ఎస్ ఉపాధ్యాయులతో రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు జిల్లా ట్రెజరర్ వల్లం కొండ రాంబాబు పాల్గొన్నారని ఖమ్మం అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేజీబీవీ మరియు యు ఆర్ ఎస్ ఉపాధ్యాయుల కు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని శ్రమ దోపిడీ జరుగుతుందని, ఇచ్చే అరకొర వేతనం నెలలో ఎప్పుడు వస్తుందో తెలియదని, శ్రమకు తగ్గ టైం స్కేల్ ఇవ్వాలని రెగ్యులర్ చేయాలని రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా సెలవుల్ని ఇవ్వాలని, కేర్ టేకర్ ని నియమించాలని, గత సంవత్సరం ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం 29 రోజుల సమ్మె కాలానికి జీతం మంజూరు చేయాలని, ఉపాధ్యాయులను బోధనకి పరిమితం చేయాలని, ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, పిఆర్సి ఇవ్వాలని జీరో వన్ జీరో పద్ధతి ద్వారా జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ మండలం ప్రధాన కార్యదర్శి బియ్యని కృష్ణయ్య కార్యదర్శి విదిత రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు జిల్లా ట్రెజరర్ వల్ల రాంబాబు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన జిల్లా అధికారి రవి బాబు



**మధిర టౌన్, నేటి శుభోదయ :**
మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు సందర్శించారు. ఈనెల 24 నుండి సీఎం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజన పథకం పూర్తి స్థాయిలో అమలవుతున్న సందర్భంగా కళాశాలలో మౌలిక వసతులపై ఆరా తీసి , విద్యార్థినీ విద్యార్థులు వారు తినే పోషకాహారం అందరూ తినే విధంగా చూడాలని తెలిపారు. డిజిటల్ క్లాసులు ప్రాక్టికల్ ల్యాబ్ లు వాటికి సంబంధించిన ఆన్లైన్ క్లాసులు అకాడమిక్ ఇయర్ ప్లాన్ ప్రకారం తీసుకోవాలని తెలిపారు .ప్రిన్సిపల్ శంకర్ ఆధ్వర్యంలో నూతన అడ్మిషన్లు 200 పైగా చేరినందుకు ప్రిన్సిపల్ ను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధ్యాపక అధ్యాపకేత్ర బంధం ఉన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు, ఉద్యాన సాగు మేలు అనే అంశాలపై అవగాహన -అనితశ్రీ

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగు చేయడమే మేలని జిల్లా ఇంచార్జ్ ఉద్యాన అధికారి అనిత శ్రీ అన్నారు. తక్కువ నీటి వినియోగం తక్కువ, సాగు ఖర్చు తక్కువ కలిగిన, నీటి ఎద్దడిని తట్టుకునే కూరగాయ పంటలు వేసుకోవడం వల్ల కొంతమేర ప్రయోజనం కలుగుతుంది. ఇటువంటి వర్షాభావ పరిస్థితులలో ఉద్యాన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం, సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనిద్వారా రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా, ప్రత్యామ్నాయ పంటలలో కూరగాయల సాగు చేపట్టాలని రైతులను కోరినారు. ఎల్ నినో అంటే ఏమిటి?ఎల్ నినో అనేది మధ్య మరియు తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితి. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం మరియు ఉష్ణోగ్రతలపై కనిపిస్తుంది.తెలంగాణపై ఎల్నినో ప్రభావం సాధారణం కంటే తక్కువ వర్షపాతం వచ్చే అవకాశం. రుతుపవనాల ప్రారంభం ఆలస్యం కావచ్చు.వర్షాల మధ్య ఎక్కువ విరామాలు ఏర్పడవచ్చు.అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం.పంటల పెరుగుదల మరియు దిగుబడిపై ప్రతికూల ప్రభావం.వ్యవసాయంపై ప్రభావంవిత్తనాలు ఆలస్యంగా వేయాల్సిన పరిస్థితి.మొలక శాతం తగ్గే అవకాశం.పుష్పించే, గింజలు ఏర్పడే దశల్లో తేమ కొరత.దిగుబడి తగ్గే అవకాశం.పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం.రైతులు తీసుకోవాల్సిన చర్యలువర్షాలు స్థిరంగా వచ్చిన తర్వాత మాత్రమే విత్తనాలు వేయాలి.తక్కువ కాలంలో పండే, కరువును తట్టుకునే పంటలను ఎంచుకోవాలి.పత్తి, మొక్కజొన్నతో పాటు కంది, పెసర, మినుము, కొర్ర, సజ్జ, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలివర్షపు నీటిని చెరువులు, ఫార్మ్ పాండ్లలో నిల్వ చేయాలి.అంతర పంటల సాగు చేపట్టాలి.కలుపు నివారణ, మల్చింగ్ ద్వారా నేల తేమను సంరక్షించాలి.రుతుపవనాల ఆలస్య ప్రారంభం మరియు దీర్ఘకాలిక బెట్ట పరిస్థితుల్లో పాటించాల్సిన యాజమాన్య చర్యలు, రుతుపవనాల ప్రారంభం తరువాత ఏడు రోజులలో తేలిక నేలల్లో 50–60మి.మీ., బరువు నేలల్లో 60–75 మి.మీ. వర్షపాతం సమకూరిన తర్వాత మాత్రమే విత్తనాలు వేయాలి.నల్ల రేగడి నేలల్లో తేమ సంరక్షణ కోసం 120 సెం.మీ. వెడల్పు గల ఎత్తు బోదెలు 60 సెం.మీ. వెడల్పు, 30 సెం. మీ. లోతు గల కాలువలు ఏర్పాటు చేయాలి.మధ్యస్థ లేదా తేలికపాటి నేలల్లో బోదేలు మరియు కాలువలు పద్ధతులను అనుసరించాలి.నేలలో తగిన తేమ ఏర్పడే వరకు ఎరువుల వినియోగాన్ని వాయిదా వేయాలి.కలుపు నియంత్రణ మరియు నేల తేమ సంరక్షణ కోసం తరచూ అంతర దుక్కులు చేయాలి.వర్షాలు వచ్చిన తరువాత సిఫారసు చేసిన మోతాదులో నత్రజని, పొటాష్ ఎరువులను వేయాలి.పంట కీలక ఎదుగుదల దశలలో ప్రాణాధార నీటిపారుదల ఇవ్వాలి.పరిమిత నీటి వనరులు ఉన్నప్పుడు సాలు విడిచి సాలుకు నీటిపారుదల చేయాలి.దీర్ఘకాలిక బెట్ట పరిస్థితుల్లో 2 శాతం యూరియా లేదా 1 శాతం పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని 2–3 సార్లు పిచికారీ చేయాలి.విత్తిన 25–30 రోజుల తరువాత వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి 3.6 మీటర్లకు వాలుకు అడ్డంగా ఒక లోతైన సాలు లేదా తేమ సంరక్షణ కాలువ తీయాలి.రసం పీల్చే కీటకాల ఉధృతిని పర్యవేక్షించి తగిన పురుగుమందులతో సకాలంలో నియంత్రించాలి. నీటి కుంటల్లో నిల్వ చేసిన నీటితో ప్రాణాధార నీటిపారుదల కల్పించాలి.విశ్వవిద్యాలయం ప్రతి మంగళవారం, శుక్రవారం విడుదల చేసే వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను పాటించాలి.అంతర పంటల విధానాన్ని అనుసరించాలి.వాతావరణానికి అనుకూలమైన పంట రకాల ఎంపిక (కరువు, వరద, వేడి తట్టుకునే రకాలు)వాతావరణ సూచనల ఆధారంగా సకాలంలో విత్తడంఅంతర పంటలు మరియు మిశ్రమ పంటల సాగు సంరక్షణ వ్యవసాయం (కనిష్ట దుక్కి / జీరో టిల్లేజ్) పంట అవశేషాలను నేలపై కప్పుగా ఉంచడం.
నేల పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం సమగ్ర పోషక నిర్వహణ. సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల వినియోగంఫార్మ్ పాండ్లు మరియు నీటి నిల్వ



నిర్మాణాలు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులుమల్చింగ్ ద్వారా నేల తేమ సంరక్షణ రిడ్జ్ అండ్ ఫరో / బ్రాడ్ బెడ్ అండ్ ఫరో సాగు.వర్షాభావ పరిస్థితులలో కూరగాయ పంటలలో టమాటా, వంగ, బెండ, చిక్కుళ్ళు, పాలకూర, తోటకూర, మునగ, బీర, సొర, కాకర, దోస, పచ్చి మిర్చి వంటి రకాలు ఈ పరిస్థితిని తట్టుకుంటాయి.ఉద్యాన శాఖ రాయితీలు : ప్లాస్టిక్ మల్చింగ్ ద్వారా నీటి పొదుపును చేసుకోవచ్చని దానికి ఉద్యాన శాఖ ద్వారా ఎకరాకు రూ.8000 సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. కూరగాయ పందిర్లు వేసుకునే రైతులకు 50 శాతం రాయితీపై ఎకరానికి రూ.10000 రూపాయల రాయితీ అందిస్తుంది.
ఆయిల్ ఫామ్ మరియు డ్రిప్ సౌకర్యం ఉద్యాన శాఖ కల్పిస్తుందని తెలిపారు.కూరగాయ పంటలలో టమాండా వంగ బెండ చిక్కుళ్ళు పాలకూర తోటకూర మునగ బీరస్వర కాకర దోస మిరప వంటి రకాలు ఈ పరిస్థితిని చుట్టుకుంటాయిఅధిక దిగుబడి నిచ్చు పండ్ల తోటల రకాల విస్తీర్ణం పెంపకంలో భాగంగా మామిడి జామ అరటి బొప్పాయి సీతాఫలం డ్రాగన్ ఫ్రూట్ లాంటి తోటలకు 40 శాతం రాయితీ కల్పిస్తుంది అని తెలిపారు.టమాటా సాగు చేయాలనుకునే రైతులు సాహు ఆరాధక్షక్ పూస రూబీ రకాలను వంగలో మంజరి అరబిల్ కాంత్ కోసం పురుగులాంగ్ రకాలను బెండ సాగులో అరానామిక్య భూసావని చిక్కుల్లో ఆకుకూరలు అంటే పంటల వర్షపాతం పరిస్థితులను తట్టుకునే రకాలను ఎంచుకోవాలని తెలిపారు.

## షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు కదలిక

### -100 అడుగుల మేర రహదారుల విస్తరణకు ప్రతిపాదనలు

**షాద్‌నగర్, నేటి శుభోదయ :**
షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా విస్తరణకు ఎట్టకేలకు కదలిక మొదలైంది. చౌరస్తా విస్తరణకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చౌరస్తా విస్తరణ అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించి, వివిధ వర్గాల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు.ఈ సమావేశానికి ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో ఎన్.ఆర్. సరిత మాట్లాడుతూ షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణ కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్రజల నుంచి డిమాండ్ వస్తోందన్నారు. చౌరస్తా పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఉండటంతో ఫ్రీ లెఫ్ట్ మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. చౌరస్తా విస్తరణకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు.విగ్రహాలను గౌరవప్రదంగా మరోచోటికి తరలించి, రహదారి విస్తరణ అనంతరం ప్రజల డిమాండ్ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఆమె చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంటే తనకు ఎంతో గౌరవమని, ఆయన రూపొందించిన రిజర్వేషన్ వ్యవస్థ కారణంగానే తాను ఆర్డీవోగా ఉన్నానని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు విశాల దృక్పథంతో ఆలోచించి సహకరించాలని కోరారు. చౌరస్తాను 100 అడుగుల మేర విస్తరించి, నలువైపులా వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. చౌరస్తా పరిధిలోని ఆక్రమణలను తొలగించి, రహదారులను విస్తరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ కాంగ్రెస్ నేత రఘునాయక్, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఇనపక ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల పట్ల అందరికీ గౌరవం ఉందని, అయితే ప్రజల రాకపోకలకు, పట్టణ అభివృద్ధికి విగ్రహాలు అడ్డంకిగా మారకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని చౌరస్తా విస్తరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఎమ్మార్పీఎస్ నాయకుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ



మాట్లాడుతూ చౌరస్తా అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. రహదారి విస్తరణ అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని సెంట్రల్ చౌరస్తాలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిగి రోడ్డు విస్తరణ కోసం రూ.5.70 కోట్ల నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆక్రమణలను తొలగించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. గతంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. రహదారి విస్తరణలో భాగంగా భవన యజమానులు ఎవరైనా నష్టపోతే వారికి నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రహదారి విస్తరణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు.చౌరస్తా రోడ్డు విస్తరణ ఉద్యమకారుడు ఆర్యన్ రాము మాట్లాడుతూ చౌరస్తా విస్తరణ జరగకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకొని ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి విస్తరణ పనులను చేపట్టాలని కోరారు. బీసీ మహిళా నాయకురాలు జయశ్రీ కూడా రహదారి విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ మాట్లాడుతూ రహదారి విస్తరణ అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రధాన చౌరస్తాకు 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్' గా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. షాద్‌నగర్ పట్టణ అభివృద్ధి, ప్రజల రాకపోకల సౌకర్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారాన్ని దృష్టిలో ఉంచుకుని చౌరస్తా విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజలు కోరారు. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు..

# ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## -కార్మిక శాఖ మంత్రికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ వినతి

**మంథని/హైదరాబాద్, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంక్షేమ చర్యలు చేపట్టాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గం రఘునాథ్ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం సమర్పించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసి వినతి అందజేసిన రఘునాథ్, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన తర్వాత ఆటో డ్రైవర్ల ఆదాయం 40 శాతం వరకు తగ్గిపోయిందని పేర్కొన్నారు. రోజుకు రూ.200–300 కూడా మిగలని పరిస్థితి నెలకొనడంతో ఫైనాన్స్ కిస్తీలు, బ్యాంకు రుణాలు, ఇంధన వ్యయాలు, కుటుంబ పోషణ భారంగా మారిందని వివరించారు.2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించినట్లుగా ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి డ్రైవర్‌కు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందించే హామీ ఇంకా అమలు కాలేదని గుర్తు చేశారు. సామాజిక భద్రత లేకపోవడం వల్ల రాష్ట్రంలో ఇప్పటివరకు 150 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌కు కనీసం రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ల కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. అలాగే డ్రైవర్లకు భీమా ప్రీమియంను తగ్గించి, మరణించినప్పుడు కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందించే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.50 ఏళ్లు దాటిన ఆటో కార్మికులకు నెలకు రూ.10 వేల గౌరవ పెన్షన్, తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు, ఫైనాన్స్ కంపెనీలు మరియు వడ్డీ దోపిడీలపై కఠిన నియంత్రణ తీసుకురావాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా పడిపోయిందని, పెరిగిన ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం, యాప్ ఆధారిత సేవలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి అంశాలు ఆటో వృత్తిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని రఘునాథ్ తెలిపారు.ప్రజలకు పగలు, రాత్రి అత్యవసర సేవలు అందించే ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, ప్రత్యేక కార్పొరేషన్, భీమా, పెన్షన్, నష్టపరిహారం, రుణ సదుపాయాల అమలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఢిల్లీలో విద్యార్థులపై పోలీసు చర్యను ఖండిస్తూ షాద్‌నగర్‌లో నిరసన ర్యాలీ

## -సోనం వాంగ్‌చుక్ దీక్షకు మద్దతు.. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

**షాద్ నగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను ఖండిస్తూ అమర వీరుల స్థూపం నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నీట్, సీబీఎస్‌ఈ పరీక్షల నిర్వహణలో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన అవకతవకలు, పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సోనం వాంగ్‌చుక్ చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం బలప్రయోగానికి దిగడం తగదన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని కోరడం నేరం కాదని పేర్కొన్నారు.ఈ ఘటనపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదుపులోకి తీసుకున్న విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, సీఐటీయూ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.






# రాహుల్ గాంధీకి మద్దతుగా..

## -సంగారెడ్డిలో ఆందోళనలు కొనసాగిస్తూనే ఉంటాం

**సంగారెడ్డి, నేటి శుభోదయ** రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ మంగళవారం ముంబై–హైదరాబాద్ నేషనల్ హైవే దిగ్బందించాంఈ రోజు సంగారెడ్డి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టాంరేపు 1000 మంది కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి నల్ల టీషర్ట్స్ ధరించి అయిదు కిలోమీటర్లు ర్యాలీ చేస్తాంరాహుల్ గాంధీ ఆందోళన చేసినన్ని రోజులు సంగారెడ్డిలో ఆందోళనలు జరుగుతూనే ఉంటాయిటీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిజంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై విచక్షణారహితంగా లాటిఛార్జ్ చేయడం, ఢిల్లీలో ప్రధానమంత్రి ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడానికి నిరసనగా సంగారెడ్డి పట్టణంలో బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన రాంనగర్ రామ మందిరం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం గంజు మైదానం వద్ద మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామ్ నగర్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ ఐబీ చౌరస్తా, బైపాస్ రోడ్, బసవేశ్వర చౌక్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కలెక్టరేట్, న్యూ బస్టాండ్ మీదుగా తిరిగి రామ్ మందిర్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరించిందంటూ మండిపడ్డారు. జగ్గారెడ్డి తన భార్య నిర్మలను బైక్ మీద కూర్చోబెట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రామ్ మందిర్ వద్ద జగ్గారెడ్డి విలేకరులతో మాట్లాడారు.జగ్గారెడి కామెంట్స్మ్మడు రోజులుగా విద్యార్థులు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్నారుదేశంలో నిరుద్యోగం పెరిగిపోయింది.మూడో సారి మోదీ ప్రధాని అయినా యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదునీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలిపేపర్ లీకేజీల ఘటనను నిరసిస్తూ వేలాది మంది విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారుఢిల్లీలో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయిఆందోళన చేస్తున్న విద్యార్థులను దారుణంగా రక్తం వచ్చేలా కొట్టారుఈ ఘటనని నిరసిస్తూ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ ఇంటిని ముట్టడిస్తే అరెస్ట్ చేశారువిద్యార్థులకు ప్రధాని క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారురాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు విద్యార్థులకు మద్దతుగా ప్రతి రోజు నిరసన కార్యక్రమాలు చేస్తాం






# వర్షాభావ పరిస్థితుల్లో ఉద్యాన పంటల మేలు

## -రైతు కమిటీ సభ్యులు రామిరెడ్డి గోపాల్ రెడ్డి



**ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ :** బుధవారం కామేపల్లి రైతు వేదిక నందు జరిగిన రైతు అవగాహన సదస్సులో రైతు కమిటీ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా అనుకూలంగా లేనందున సరైన సమయంలో వర్షాలు పడకపోవడం కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు అయినా అప్పు దినుసులు అపరాలు కూరగాయలు పండించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ఉద్యాన అధికారి డాక్టర్ ఆకుల వేణు రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్నినో ప్రభావాన్ని వివరిస్తూ కూరగాయల సాగు, ఇతర ఉద్యాన పంటల సాగు ఉత్తమమని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న రాయితీ వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తార దేవి, విస్తరణ అధికారులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ఎల్ ని నో ప్రభావం పై సమావేశం ఫోటోలు తీసుకోండి బయటికి వెళ్ళండి.

## -మీడియా ప్రతినిధులను ఆదేశించిన ఉన్నతాధికారి



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎల్ ని నో ప్రభావం, వర్ష భావ పరిస్థితుల పై మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఏన్కూరు ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు, రైతులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏసి ఎల్బి శ్రీజ హాజరయ్యారు. ఉన్నత అధికారి శ్రీజ ప్రసంగం చేస్తుండగా ఫోటోలు తీసుకొని కుర్చీలో ఆసీనులయ్యారు. దీంతో ఆమె జర్నలిస్టులను ఉద్దేశించి ఫోటోలు తీసుకున్నారు కదా... ఇక వెళ్ళండి అంటూ చెప్పడంతో అందరూ అవాక్కయ్యారు. వెంటనే మీడియా జర్నలిస్టులు సమావేశం నుంచి బయటకు వెళ్ళిపోయారు. సమావేశంలో ఏం జరుగుతుందో తెలియాలంటే జర్నలిస్టుల పాత్ర ఎంతో అవసరమని భావించినప్పటికీ ఇలాంటి ఘటన జరగటం ఆశ్చర్యంగా ఉందని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు.మీడియాకు పూర్తి స్థాయిలో కవరేజ్ చేసుకునే హక్కు ఉన్నప్పటికీ సమావేశం మధ్యలో నుంచి బయటకు పంపించి వేయడంతో స్థానికుల లో చర్చనీయంగా మారింది

# నిరుపేదల ఆపద్బాంధవుడైన.. భాస్కరుడు



**మిడ్జిల్, నేటి శుభోదయ :** సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ, అవసరంలో ఉన్న వారికి చేయూతనందిస్తూ జర్పుల భాస్కర్ నాయక్ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు తావు ఇవ్వకుండా తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారుమిడ్జిల్ మండలం తుల్జా నాయక్ తండాకు చెందిన సాయిరాం అనారోగ్యంతో మహబూబ్ నగర్ ఎస్విఎస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఈ విషయం తెలుసుకున్న భాస్కర్ బాధితులకి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారుఇటీవల రామస్వామిగుట్ట తండాలో తాగునీటి సమస్యను గుర్తించి, ప్రజలు ఇబ్బంది పడకుండా తన సొంత ఖర్చుతో బోర్‌వెల్ ఏర్పాటు చేయించడం ద్వారా గ్రామస్థులకు శాశ్వత పరిష్కారం చూపించారు. దీంతో గ్రామ ప్రజలు ఆయనను "అపర భగీరథుడు"గా అభివర్ణిస్తున్నారు.అంతేకాకుండా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందజేయడం, అత్యవసర వైద్య సహాయం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి స్పందించడం భాస్కర్ నాయక్ ప్రత్యేకతగా స్థానికులు చెబుతున్నారు.సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భాస్కర్ నాయక్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

## జంతర్ మంతర్ ఘటనకు నిరసనగా మంథనిలో ప్రజాసంఘాల ఆందోళన



**మంథని, నేటి శుభోదయ :** నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంథని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాలు నిరసన చేపట్టాయి.నాయకులు మాట్లాడుతూ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యలను ఖండించారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బీజేపీ సర్కార్‌కు బుద్ధి చెప్తాం

### -ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



**ఇబ్రహీంపట్నం , నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సహా పార్టీ అగ్రనేతల అరెస్టును నిరసిస్తూ ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి,నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం, చౌరస్తాలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డిమాట్లాడుతూ.దేశ చరిత్రలో ఏనాటి చోటుచేసుకోని పరిణామాలు నేడు చూస్తున్నామన్నారు. లక్షలాది మంది జీవితాలతో చెలగాటమాడేలా ప్రశ్నాపత్రాల విషయంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించటమే కాకుండా.ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం దారుణమన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి నేటి వరకు గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసిందన్న మల్‌రెడ్డి.బ్రిటిష్ పాలన మాదిరిగానే నేడు పరిస్థితి మారిందని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు.

## ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పి.జె.ఆర్. స్టేడియంలో ఘనంగా "ఛాత్రో కి గూంజ్" కార్యక్రమం



**చందానగర్ , నేటి శుభోదయ :** విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల కల్పన, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం, యువత సాధికారత లక్ష్యంగా ఎన్ఎస్‌యూఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆధ్వర్యంలో చందానగర్‌లోని పి.జె.ఆర్. స్టేడియంలో "ఛాత్రో కి గూంజ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామోహన్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాదవల్లి వెంకటస్వామి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఎం. రఘునందన్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేశ్ నాయక్,యలమంచి ఉదయకిరణ్ మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి రావడం, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి యువత ఐక్యంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కట్ల శేఖర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శ్రీహరి, రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ చైర్మెన్ ఆయాజ్ అహ్మద్ ఖాన్, మాజీ శేరిలింగంపల్లి లింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌందరరాజన్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేంద్ర ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర ఓబీసీ కో-ఆర్డినేటర్ హరికిషన్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ శేరిలింగంపల్లి నాయకుడు దాసరి మౌళి మాట్లాడుతూ, "ఛాత్రో కి గూంజ్" కార్యక్రమం విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని, విద్యార్థుల హక్కుల సాధన కోసం ఎన్ఎస్‌యూఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.చివరగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, నాయకులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్ దారుణం

### -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం ఆగ్రహం

**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రజాస్వామ్య దేశంలో హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై దౌర్జన్యాలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం తీవ్రంగా ఖండించారు.దేశ రాజధాని ఢిల్లీలో తమ భవిష్యత్తు కోసం, విద్యా హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న చదువుకున్న విద్యార్థులపై పోలీసులు క్రూరంగా లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో విద్యా వ్యవస్థను రక్షించాలని కోరుతున్న విద్యార్థుల గొంతును నొక్కేందుకు ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు.మద్దతు తెలిపిన రాహుల్ గాంధీపై విషప్రచారంఈ దారుణ ఘటనపై స్పందించి విద్యార్థులకు బాసటగా నిలిచిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తుంటే, బిజెపి ప్రభుత్వం తట్టుకోలేకపోతోందని మహమ్మద్ సలాం విమర్శించారు. విద్యార్థుల పక్షాన నిలబడిన నేరానికి రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ "పాకిస్తాన్ పో" అని అనడం బిజెపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. "తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులపై లాఠీలు ఝుళిపించడం, వారికి మద్దతుగా నిలిచే నాయకులను దేశద్రోహులుగా చిత్రీకరించడం కేంద్రంలోని అధికార పార్టీకి అలవాటుగా మారింది."దేశవ్యాప్తంగా మత గొడవలు, హింసాత్మక రాజకీయాలురాజకీయంగా ఎదిరించలేక బిజెపి ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఉద్రిక్తతలను, మత గొడవలను సృష్టిస్తోందని సలాం ఆరోపించారు. ఉదాహరణకు పాట్నాతో పాటు అనేక ప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలపై భౌతిక దాడులకు తెగబడటం, వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడి చేసి భయాందోళనలు సృష్టించడం బిజెపి అహంకారానికి నిదర్శనమని అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు పిలుపు

**విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి**

ఢిల్లీలో బాధ్యతాయుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై మోపిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. దాడికి



బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జీ చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలపై దాడులు ఆపాలి: కాంగ్రెస్ మరియు ఇతర ప్రతిపక్ష కార్యాలయాలపై బిజెపి మూకలు చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలి.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, విద్యార్థులపై జరిగిన దాడికి నిరసనగా వామపక్షాలు, ప్రజాతంత్ర శక్తులు ఏకమై పోరాడాలని మహమ్మద్ సలాం పిలుపునిచ్చారు.

## అంతర్‌జిల్లా ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్ - 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

**సంగారెడ్డి, నేటి శుభోదయ :** కేసును ఛేదించిన నారాయణఖేడ్ ఎస్ఐ శ్రీశైలం, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అభినందించారు. నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ద్విచక్ర వాహన దొంగతనం కేసు దర్యాప్తులో భాగంగా అంతర్‌జిల్లా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి మొత్తం 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే: తేది 21-07-2026 ఉదయం నారాయణఖేడ్ శివారు వెంకటాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, తన పేరు మెగావత్ దుర్గ @ దుర్గ ప్రసాద్ @ దీపక్ (40 సంవత్సరాలు), స్వస్థలం మెదక్ జిల్లా, ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో నివాసం ఉంటున్నట్లు తెలిపాడు.నిందితుడి ఒప్పుకోలు మేరకు నారాయణఖేడ్, పాపన్నపేట, పిట్లం, నస్రుల్లాబాద్, వర్ని తదితర పోలీస్ స్టేషన్ పరిధులకు చెందిన మొత్తం 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం ఛేసుకోవడం జరిగింది. వీటిలో నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన రెండు కేసులకు సంబంధించిన వాహనాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. నిందితుడిపై గతంలో మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో పలు ద్విచక్ర వాహన దొంగతనం కేసులు నమోదైనట్లు గుర్తించారు. నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాల్లో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను





డూప్లికేట్ తాళాల సహాయంతో దొంగిలించి, నారాయణఖేడ్ శివారులోని ర్యాలమడుగు సమీప నిర్జన ప్రాంతంలో దాచిపెట్టినట్లు ఒప్పుకున్నాడు.ఈ కేసును సమర్థవంతంగా ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించబడిన 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న నారాయణఖేడ్ ఎస్ఐ శ్రీశైలం మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.

## గిరిజన సమాఖ్య మహాసభలు జయప్రదం

### -టిజిఎస్ గౌరవ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వరరావు







**పాల్వంచ, నేటి శుభోదయ :** గిరిజనుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఐక్యంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలంగాణ గిరిజన సమాఖ్య (టిజిఎస్) గౌరవ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ స్పష్టం చేశారు. పాల్వంచ పట్టణంలోని సిపిఐ కార్యాలయం 'సిఆర్ భవన్'లో బుధవారం తెలంగాణ గిరిజన సమాఖ్య నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇటీవల పాల్వంచలోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో జరిగిన తెలంగాణ గిరిజన సమాఖ్య (టిజిఎస్) రాష్ట్ర మూడో మహాసభల్లో ఎన్నికైన 25మంది కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో 13 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని నూతన కమిటీని ప్రకటించారు.ఈ కమిటీలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కల్లూరి వెంకటేశ్వరరావు (భద్రాద్రి జిల్లా), అధ్యక్షులుగా అజ్మీర రామ్మూర్తి (ఖమ్మం జిల్లా), ప్రధాన కార్యదర్శిగా రమావత్ అంజయ్య నాయక్ (నల్గొండ జిల్లా), ఉపాధ్యక్షులుగా వడిత్య స్వరూపా (మేడ్చెల్ జిల్లా), సొందే కుటుంబరావు (భద్రాద్రి జిల్లా), మూడ్ గణేష్ (కొత్తగూడెం మేయర్), రమావత్ సక్రు (రంగారెడ్డి జిల్లా), సహాయ కార్యదర్శులుగా జువారి రమేష్ (జనగామ జిల్లా), భూక్య శ్రీనివాస్ (భద్రాద్రి జిల్లా), రాజారాం (సూర్యాపేట జిల్లా), వీరు నాయక్ (ఖమ్మం జిల్లా), కోశాధికారిగా నేనావత్ రూప్ సింగ్ (హైదరాబాద్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాఖ్య రాష్ట్ర మూడో మహాసభలు అత్యంత విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. ఈ మహాసభలకు వివిధ జిల్లాల నుంచి 173 మంది ప్రతినిధులు హాజరయ్యారని వివరించారు. మొదటి రోజు నిర్వహించిన భారీ ర్యాలీ, బహిరంగ సభకు వివిధ జిల్లాల నుంచి దాదాపు 5700 మంది గిరిజనులు తరలివచ్చి సభను జయప్రదం చేశారని వెల్లడించారు. గిరిజనుల భూమి, భుక్తి, ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం నూతన కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని ప్రకటించారు.

# దేశవిద్రోహ శక్తులతో కాంగ్రెస్ చీకటి కుట్రలు

## -దేశ భద్రతతో చెలగాటమాడితే ఉక్కుపాదం తప్పదు

**ఖమ్మం, నేటి శుభోదయ :** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న దిగజారుడు రాజకీయ నాటకాలను, దేశవిద్రోహ శక్తులతో కలసి పన్నుతున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా శాఖ నిరసన చేపట్టింది. ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తీవ్ర నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరికి, రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్యానికి నిరసనగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ప్రభారీ, మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కాంగ్రెస్ అధిష్టానంపై నిప్పులు చెరిగారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతంగా వ్యవహరించడంలో రాహుల్ గాంధీ పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం, స్వయంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసినప్పటికీ, చర్చల నుంచి కాంగ్రెస్ పారిపోయిందని విమర్శించారు. సభలో ప్రజాసమస్యలపై మాట్లాడే ధైర్యం లేక వీధుల్లో రచ్చ చేయడం రాహుల్ గాంధీ అపరిపక్వ రాజకీయాలకు నిదర్శనమని, ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముట్టడి పేరుతో చౌకబారు విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని, ప్రజలకు గాలిలో విప్లవం వాసన కంటే కాంగ్రెస్ కుట్రల వాసనే స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలకు వారు స్పందిస్తూ, అమాయక విద్యార్థులను రోడ్లపైకి తీసుకొచ్చి రాజకీయ ప్రయోజనాలు పొందాలని ప్రయత్నించడం కాంగ్రెస్ కుటిల రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు.జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసన పేరిట కొందరు బారికేడ్లు ధ్వంసం చేసి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడటంతోనే పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చిందని తెలిపారు. పార్లమెంట్, ప్రజా ఆస్తులు, శాంతిభద్రతలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఆ చర్యలను రాక్షసత్వంగా అభివర్ణించడం చట్టాలను అపహాస్యం చేయడమేనని అన్నారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన నాయకులు రాష్ట్రంలో ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే రాజ్‌భవన్ ముట్టడి వంటి కార్యక్రమాలకు తెరలేపిందని ఆరోపించారు. మంత్రి పొంగులేటి, పీసీసీ నాయకత్వం ఢిల్లీ రాజకీయాలను హైదరాబాద్‌లో ప్రదర్శించడం కేవలం రాహుల్ గాంధీ మెప్పు కోసం చేస్తున్న పబ్లిసిటీ స్టంట్ మాత్రమేనని విమర్శించారు.తెలంగాణలో విద్యార్థులు, నిరుద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే వాటిని పక్కనబెట్టి ఢిల్లీ రాజకీయాలపై మాట్లాడటం బాధ్యతారాహిత్యమని అన్నారు. ముందుగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి, పాలనపై దృష్టి సారించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం కంటే ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కావాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రుద్ర ప్రదీప్, దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్రావు, ఆర్వీఎస్ యాదవ్, శాసనాల సాయిరాం, వీరవల్లి రాజేష్, పమ్మి అనిత, అల్లిక అంజయ్య, కొనతం లక్ష్మీనారాయణ, బోయల వెంకట్, నెల్లూరి బెనర్జీ,రవి రాథోడ్, నక్క రవి గౌడ్, రీగన్ ప్రతాప్, గడిల నరేష్, ధనాకుల వెంకటనారాయణ, తాజ్ నూత భద్రం, స్వర్ణ, ఉపేందర్ , నకరికంటి వీరభద్రం, ఎల్లారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో చోరీ కేసును ఛేదించిన రాయికోడ్ పోలీసులు

**సంగారెడ్డి, నేటి శుభోదయ :** నిందితుడిని అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు. కేసును వేగంగా ఛేదించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అభినందించారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగాపూర్ గ్రామంలో జరిగిన చోరీ కేసును రాయికోడ్ పోలీసులు కేసు నమోదు చేసిన 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.వివరాల్లోకి వెళితే: తేది 21-07-2026 న రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన కేసు క్రైం నెం. 87/2026, సెక్షన్లు 331(3), 303(2) బీఎన్ఎస్. సంగాపూర్ గ్రామానికి చెందిన కాలిమొల్ల నాగేష్ తండ్రి సంగయ్య, ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 18-07-2026 తేదీన గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి సుమారు 20 తులాల వెండి పట్టీలు (విలువ రూ.11,000/-) మరియు శాంసంగ్ మొబైల్ ఫోన్ (విలువ రూ.25,000/-) మొత్తం ఆస్తి విలువ రూ.36,000/-. దొంగతనం జరిగినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్ ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సమాచారంతో పాటు సీసీటీవీ ఫుటేజ్, ఇతర సాక్ష్యాధారాలను సేకరించి వేగవంతంగా దర్యాప్తు చేపట్టి, సంగాపూర్ గ్రామానికి చెందిన మడిగడ్డ బసవరాజ్ ఈ చోరీకి పాల్పడినట్లు నిర్ధారించి, కేసు



నమోదు చేసిన 24 గంటల్లోనే నిందితున్ని అరెస్ట్ చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ., కేవలం 24 గంటల్లోనే కేసును చేధించి, నిందితున్ని అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించిన రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. జిల్లా ప్రజలు తమ ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అన్నారు.

# జన్ శిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో ఘనంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం

**శేరిలింగంపల్లి , నేటి శుభోదయ :** హఫీజ్పేట్ డివిజన్ బాలింగ్ సత్తయ్య గౌడ్ మెమోరియల్ ఫౌండేషన్ లో స్థానిక జన్ శిక్షన్ సంస్థాన్ (జె ఎస్ ఎస్) నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎం ఎస్ డి ఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా సదస్సుకు నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.స్వయం ఉపాధితోనే మహిళా సాధికారత ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. నేటి కాలంలో కేవలం చదువు మాత్రమే సరిపోదని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక నైపుణ్యాన్ని నేర్చుకుని స్వయం ఉపాధి సాధించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు, తద్వారా సమాజం బాగుపడుతుందని అభిప్రాయపడ్డారు. జన్ శిక్షన్ సంస్థాన్ ద్వారా అందిస్తున్న ఇటువంటి ఉచిత శిక్షణ శిబిరాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదలు, డ్రాపౌట్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజ సేవలో ముందుంటున్న జేఎస్ఎస్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు తమకు ఈ



అవకాశం కల్పించినందుకు సంస్థకు, శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై27న "ఛలో పార్లమెంట్"




**హైదరాబాద్, నేటి శుభోదయ :** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలపై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలు కావడంలేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు,జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారవు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల అరెస్ట్ కి నిరసనగా ధర్నా, ర్యాలీ




**శేరిలింగంపల్లి , నేటి శుభోదయ :** కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్ట్ ప్రజాస్వామ్య హక్కులపై దాడి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టులు అప్రజాస్వామికమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అగ్రనేతల అక్రమ అరెస్టుకు నిరసనగా,కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ 'ధర్నా, ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు,అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి చందానగర్ పోలీస్ స్టేషన్ కు తరలించరు,ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నందు మౌన దీక్ష చేపట్టారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసమే రాహుల్ నిరసన చేపట్టారని,అరెస్టులకు నిరసనగా నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయని, రాహుల్ గాంధీ యువత కోసం పోరాటం చేస్తున్నారని, ధర్నాకు ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేక ప్రతిపక్షా నాయకులపై అక్రమ అరెస్టులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మన్నేపల్లి సాంబశివ రావు,కావూరి ప్రసాద్,యాదగౌడ్,ఒబిసి నాయకులు హరి కిషన్,డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,రవీందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా స్పోక్స్ పర్సన్ శ్రీహరి గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,నర్సింగ్ రావు,ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్, ముషారఫ్, మహిళా కాంగ్రెస్ నాయకులు జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620